TIMES OF VARTHA (10-02-24]FFFF_times of varha main (13-2).qxd 2/10/2024 6:05 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శనివారం, 10 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 216 | పేజీలు 08 | వెల : 6/-

తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలకు గుర్తింపు

- పివికి భారతరత్న రావడం గర్వకారణం
- స్వాగతించిన సిఎం రేవంత్, డిప్యూటి భట్టి

హైదరాబాద్,ఫిబ్రవరి9 : తెలుగుజాతి కీర్తి ప్రతిష్ఠలను ఆకాశమంత ఎత్తున ఎగరేసిన మన తెలంగాణబిడ్డ, మాజీప్రధాని ఆర్థిక మేధావి, బహుభాషా కోవిదుడు పీవీ నర్సింహారావు కు భారతరత్న దక్కడం గర్వించదగిన విషయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ బిడ్డలుగా మనందరి గుండెల్లో ఆనందం ఉప్పొంగే క్షణమిది అని అన్నారు. పీవీతో పాటు మాజీ ప్రధాని చరణ్ సింగ్, ఎల్ కేఅద్వానీ, కర్పూరీ ఠాకూర్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారతరత్న ప్రకటించడం సంతోషకరమన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు కేంద్రం భారతరత్న ప్రకటించడంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పీవీకి భారతరత్న ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణలు తెచ్చి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. పీవీ నరసింహారావు కుటుంబానికి తెలంగాణ ప్రజల తరపున రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 7లో..

శివబాలకృష్ణ అక్రమాల్లో సంచలన విషయాలు

- ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్ హస్తం
- నార్సింగ్ భూమికి సంబంధించి పదకోట్ల లంచం వసూలు

హైదరాబాద్,ఫిబ్రవరి9 : అక్రమాస్తుల కేసులో అరెస్టయిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ కన్నెషన్ రిపోర్ట్‌లో సం చలన అంశాలు బయటపడ్డాయి. కన్నెషన్ రిపోర్ట్‌లో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ పేరును శివ బాలకృష్ణ ప్రస్తావించారు. కన్నెషన్ రిపోర్ట్‌లో బయటపడ్డ వివరాల ప్రకారం.. శివ బాలకృష్ణ ద్వారా తమకు కావాల్సిన బిల్డింగ్‌లకు అరవింద్ కుమార్ అనుమతులు జారీ చేయించు కున్నారు. నార్సింగిలోని ఒక కంపెనీకి చెందిన వివాదాస్పద భూమికి సంబంధించి శివ బాలకృష్ణ క్లియరెన్స్ ఇచ్చారు. అరవింద్ కుమార్ ఆదేశాలతోనే 12 ఎకరాల భూమికి ఆయన క్లియరెన్స్ ఇచ్చారు. నార్సింగ్‌లోని ఎస్ఎస్‌వీ ప్రాజెక్ట్‌కు అనుమతి ఇవ్వడానికి ఐఏఎస్ అరవింద్ కుమార్ రూ.10 కోట్లు డిమాండ్ చేశారు. అరవింద్ కుమార్ డిమాండ్ చేసిన రూ.10 కోట్లలో షేక్ సైదా కోటి రూపాయలు చెల్లించారు. గత డిసెంబర్‌లో బాలకృష్ణ ద్వారా అరవింద్ కుమార్‌కు ఆ కోటి రూపాయలు చేరాయి. జూబ్లీహిల్స్‌లోని అరవింద్ కుమార్ నివాసానికి వెళ్లి మరి బాలకృష్ణ కోటి రూపాయలు ఇచ్చారు. అలాగే మహేశ్వరంలోని మరో బిల్డింగ్ అనుమతి కోసం కూడా అరవింద్ కుమార్ కోటి రూపాయలు డిమాండ్ చేశారు. మహేశ్వరం మండలంలోని

మిగతా 7లో..

త్వరలో గ్రూప్-1 నోటిఫికేషన్

- వయోపరిమితి 46 ఏళ్లకు పెంచుతాం
- 15వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తాం
- అసంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

హైదరాబాద్,ఫిబ్రవరి9 : ఒకటో తేదీనే ఉద్యోగులు జీతాలు ఇచ్చేందుకు ప్రయత్ని స్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో తమ పథకాలు అమలు చేసి 60 రోజులు పూర్తైందని పేర్కొన్నారు. రైతు బంధు ఇవ్వడంలేదని రైతులను రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల దేవాలయాల ఆదాయం పెరిగిందని వెల్లడించారు.

వివరాలు 7లో..

ప్రజాస్వామ్యంలో రాచరికానికి తావులేదు

- కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న కెసిఆర్
- ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు
- కృష్ణాపరివాహక రైతులకు మరణశాసనం
- జగన్‌తో లాలూచీ రాజకీయాలు
- రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటన
- మన హక్కులను తాకట్టు పెట్టిన ఘనులు
- వాహనాల రిజిస్ట్రేషన్ పేరు టిజిగా మార్పు
- తెలంగాణ తల్లి విగ్రహంలోనూ మార్పులు
- గ్రూప్ పరీక్షలు నిర్వహించి తీరుతాం
- అసెంబ్లీ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి9 : కృష్ణా జలాల్లో వాటాను వదులుకున్న ఘనత కెసిఆర్‌దని, ఎపికి అనుకూలంగా కెసిఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, కృష్ణాపరివాహక రైతులకు మరణశాసనం రాశారని, ఇప్పుడేమో డ్రామాలు ఆడుతున్నారని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. జగన్‌తో లాలూచీ రాజకీయాలు నడిపిందెవరని ప్రశ్నించారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామని ప్రకటన చేసింది నిజం కాదా అని అన్నారు. మన హక్కులను తాకట్టు పెట్టిన ఘనులు వారు కాదా అని నిలదీశారు. అసెంబ్లీ సాక్షింగా కృష్ణాజలాపై చేసిన అన్యాయాలు మొదలు అందెశ్రీ, గూడ అంజయ్య, గద్దర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, అమరవీరులకు జరిగిన అవమానాలపై సిఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్‌ను ఏకి పారేశారు. ప్రజాస్వామ్యంలో రాచరికం ఉండకూడదని భావిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాద తీర్మానంపై మాట్లాడారు. కృష్ణా నదీ జలాలు, ఆ నదిపై ఉన్న ప్రాజెక్టులు క్రిష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించిందన్న వాదనను రేవంత్ రెడ్డి ఖండించారు. 2014 నుంచి 23 వరకూ కేఆర్ఎంబీ సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు కేసీఆర్ వెళ్లారని.. తాము ఇంత వరకూ ఏ సమావేశాలకు వెళ్లలేదని అన్నారు. ప్రాజెక్టులను కేంద్రం ఆధీనంలోకి తీసుకుంటున్న మోదీకి వ్యతిరేకంగా ఢిల్లీకి వెళ్లి ఆమరణ నిరాహార దీక్ష చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు సంపూర్ణ మద్దతు ఇస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. అలా కాకుండా నల్లగొండలో ధర్నా చేస్తామనడం దారుణమని అన్నారు. అలాగే తాము చేస్తున్న పోరాటాలకు కలసి రావాలన్నారు. కృష్ణా నదీ జలాల విషయంలో చేసిందంతా చేసి ఇప్పుడు ఆ నెపాన్ని తమపైకి నెడుతున్నారని మండిపడ్డారు. జగన్‌కు దావత్ ఇచ్చి డైనింగ్ టేబుల్ మీద పునాదిరాయి వేశారని అన్నారు. రోజా ఇంట్లో విందు చేసి రాయలసీమ అభివృద్ధికి పాటుపడతానని సిఎం కెసిఆర్ అనలేదా అని అన్నారు. ఈ హామీతోనే ఎపి సిఎం జగన్ కృష్ణా ప్రాజెక్టుకు పొక్క పెట్టారని అన్నారు. దీంతో ఇప్పుడు తెలంగాణ ప్రయోజనాలను కెసిఆర్ పూర్తిగా

మిగతా 8లో..

కెఆర్ఎంబికి ప్రాజెక్టుల అప్పగింత

- బిఆర్ఎస్ ఆరోపణలు తిప్పికొట్టిన సిఎం
- హరీష్ వ్యాఖ్యలను తప్పపట్టిన ఉత్తమ్
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ఆమోదం
- నేడు అసెంబ్లీలో బడ్జెట్ సమర్పించనున్న భట్టి

హైదరాబాద్,ఫిబ్రవరి9 : శనివారం మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్ట నున్నారు. ఈ మేరకు స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రకటిం చారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానా నికి శాసనసభ ఆమోదం తెలిపింది. అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. శనివారం మధ్యా హ్నం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభమవుతుందని తెలిపారు. సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్జడెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. శనివారం ఉదయం 9 గంటలకు కేబినెట్ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. మండలిలో శ్రీధర్ బాబు బడ్జెట్ ప్రవేశ పెడతారు. అంతుకు ముందు శుక్రవారం సభలో కృష్ణాజలాలపై వాడీవేడీ చర్చ జరిగింది. కెఇఆర్ఎంబికి ప్రాజెక్టుల అప్పగింతపై విపక్ష బిఆర్ఎస్ చేసిన విమర్శలను సిఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రాజెక్టులను అప్పగించలేదని స్పష్టం చేశారు. హరీష్ రావు పాపాల భైరవుడని సిఎం ఈ సందర్భంగా ఘాటు విమర్శలు చేశారు. ఏ రంగం తీసుకున్న హరీష్‌రావు పాత్ర ఉందన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకుల పై సీఎం రేవంత్ రెడ్డి ÷ర్ అయ్యారు. బీఆర్ఎస్ సహకారంతోనే ఏపీ సీఎం జగన్ తుపాకులతో వచ్చి నాగార్జున సాగర్‌ను ఆక్రమించుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ సహకారంతో నాగర్జున సాగర్ పైకి ఏకే 47 గన్స్ తో వచ్చారని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి శ్రీశైలం నుంచి రోజుకు 12 టీఎంసీ నీళ్లు తోడుకపోవాలని చూస్తుంటే

వివరాలు 8లో..

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై రచ్చ

- ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతూ.. మహిళల పట్ల అవమానం
- బిఆర్ఎస్ తీరుపై అసెంబ్లీలో మండిపడ్డ మంత్రులు
- బెంజ్ కార్లలో తిరుగుతూ.. ఆటోలో వచ్చి డ్రామాలు
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ తీరుపై పొన్నం, సీతక్కల ఆగ్రహం

7లో..

పివి, చరణ్‌సింగ్, స్వామినాథన్‌లకు భారతరత్న

- ఇప్పటికే కర్పూరీ ఠాకూర్, అద్వానీలకు ప్రకటన
- ఈ యేడాది ఏకంగా ఐదుగురికి భారతరత్న
- పివి దార్శనికతను కొనియాడిన ప్రధాని మోడీ

వివరాలు 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 10-02-2024

సమాజంలో ఉపాధ్యాయుని ఉన్నత స్థానంలో నిలబెట్టింది పి.ఆర్.టి.యు

జిల్లా పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు మోత్కూర్ మధు, ఆర్ రంగారావు.

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

సమాజంలో ఉపాధ్యాయుని ఉన్నత స్థానంలో నిలబెట్టింది కేవలం పిఆర్టియు మాత్రమేనని జిల్లా పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు మోత్కూర్ మధు ఆర్ రంగారావు తెలిపారు. పిఆర్టియుఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారు నూతన పిఆర్టియు కార్యాలయంలో జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1971 వ సంవత్సరంలో పిఆర్టియు సంఘం పుట్టిన దగ్గర నుంచి గవర్నమెంట్ ఉపాధ్యాయులతో పాటు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు కూడా అన్ని రకాల బెనిఫిట్స్ ను అందజేయటానికి కృషి చేసింది పిఆర్టియు అని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల మీద ప్రభుత్వాలతో ఒకవైపు సన్నిహితంగా ఉంటూనేసమస్యల మీద పోరాట జరగటం జరిపిందని వారు తెలిపారు. 76 వేల మంది సభ్యత్వంతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని వారు తెలిపారు .సంఘం ఈరోజు అన్ని విభాగాల్లే బలపడిందని వారు తెలిపారు .గతంలో కూడా బదిలీలు, ప్రమోషన్ల కోసం నిరంతరం పోరాడిందని వారు తెలిపారు .14 మంది రిటైర్డ్ ఉపాధ్యాయుని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు ఎనమద్ది వెంకటేశ్వరరావు ,కట్ట శేఖర్, వెంకట నరసయ్య ,విజయ అమృత రాజ్ ,లక్ష్మణ్ రావు ,సునీత, వెంకన్న ,రమణ, జయమ్మ, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు అపూర్వ స్పందన

సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మ నాయక్

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎల్ డిఎం యు. నాగ శ్రీనివాస రావ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని ఐ అండ్ బి, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా లోని నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కాలూరు, ఖానాపూర్ లో వికసిత్ భారత్ యాత్ర పేజ్ 2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ అండ్ బి, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలు తెలియని వారికి, వాటిని వినియోగించుకోకుండా ఇంకా మిగిలిపోయిన వారికి పథకాలు అందించడానికి పెద్ద ఎత్తున వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పీఎం జీవన్ బీమా పథకం, రీ సర్వే కార్యక్రమాల్లో ఆధునిక టెక్నాలజీ, ఐటీ పరంగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్, పిఎంజెఏవై, ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్, ఉజ్వల, జన్ ధన్ యోజన, ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, ఆవాస్ యోజన, విశ్వకర్మ, పిఎం పోషణ్ అభియాన్, హర్ ఘర్ జల్ - జల్ జీవన్ మిషన్, జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆధార్ ఎన్రోల్మెంట్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని, వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఎల్ డిఎం యు. నాగ శ్రీనివాసరావ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర పథకాల గురించి అవగాహన పెంపొందించుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలనే అకుంఠిత దీక్షతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రస్తుతం సంకల్ప యాత్ర ద్వారా మీ ముంగిటకు వచ్చిన అధికారులకు నేరుగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలు, గోడప్రతులు, క్యాలెండర్లను ఆవిష్కరించి ప్రజలకు పంపిణీ చేశారు. ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ మాలిక్, డాక్టర్, అగ్రికల్చర్, మెప్మా, ఇతర శాఖల అధికారులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె భారీ ర్యాలీ, బహిరంగ సభలను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. ముత్తెన్న, ఎం. సుధాకర్ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మె సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే భారీ ర్యాలీ బహిరంగ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దేశ ప్రజలకు, ముఖ్యంగా కార్మిక వర్గానికి చేసిన మేలేమీ లేదన్నారు. ఎన్నోఏళ్లు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా కాలరాస్తూ 4 కార్మిక వ్యతిరేక కోడ్ లను తీసుకువచ్చిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్ - మతతత్వ విధానాలను ప్రతిఘటించాలన్నారు. మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటిద్దామన్నారు. ఈ నేపథ్యంలోనే 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్ కు దేశవ్యాప్త కార్మిక, రైతు సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. అందులో భాగంగా ఈనెల 16న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి ధర్నా చౌక్ వరకు జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ ర్యాలీ బహిరంగ సభలను జిల్లాలోని వేలాది కార్మికులు, రైతులు, రైతు కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు టి. విఠల్, డి. కిరణ్, డి. గంగాధర్, నజీర్, శివకుమార్, గోపి, శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పీవీ నరసింహా రావుకు భారత రత్న అవార్డు పై హర్షం వ్యక్తం చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓరుగల్లు జిల్లా నర్సంపేట, లక్నెపల్లి గ్రామంలో రుక్మబాయ్, సీతారామరావు దంపతులకు మారుమూల గ్రామంలో జన్మించి రాజకీయంగా అంచేలాంచెలుగా ఎదిగి రాష్ట్ర శాఖలో వివిధ మంత్రిపదవులు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసి కేంద్ర రాజకీయాలలో కూడా కీలక పాత్ర పోషించి దేశ ప్రధానిగా కూడా సేవలాందించి తెలంగాణ, తెలుగోడి గొప్పతనాన్ని వెలుగేత్తి చాటిన వ్యక్తి, దారి తప్పిన ఆర్థిక వ్యవస్థను పునరుద్దించిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని ఆయన కొనియాడారు. రాజకీయంగానే కాకుండా కళ సాహిత్యంలో కూడా మంచి పట్టు ఉన్న వ్యక్తి అని, వేయి పడగలు అనే నవలను హిందీలో అనువాదించినందుకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహిత పివీ నర్సింహారావు అని, అతనికి భారతరత్న రావడం చాలా సంతోషంగా ఉందని, పీవీ చేసిన సేవలు గుర్తించి భారత రత్న ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

పల్స్ పోలియో, నులి పురుగుల నివారణపై అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం శక్కర్ నగర్ లోని బస్తీ దవాఖానలో పల్స్ పోలియో, నులి పురుగుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం బస్తీ దవాఖానలో నిర్వహించిన కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలకు, డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు, సూపర్ వైజర్ లకు, హెచ్ఎంఐఎస్ డేటా అన్లైన్, నలిపురుగులు, పల్స్ పోలియో పట్ల అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా నిజామాబాద్ జిల్లా వైద్యాధికారి సుదర్శనం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు నులి పురుగుల మాత్రలు వేయడంతో కడుపులో ఉన్న నులిపురుగులు నివారించబడి, రక్తహీనత మెరుగు పడుతుందన్నారు. పల్స్ పోలియో వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారిణి విద్య, డిడిఎం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో శ్రీ ఏక చక్రేశ్వర శావాలయం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివాలయం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం 65వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఉదయం నుండి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని ఆలయ అర్చకులు గణేష్ మహారాజ్ వేద మంత్రో చ్చారణల నడుమ స్వామి అభిషేకాలు,కుంకుమ అర్చనలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బీర్కూర్ శంకర్,ఆలయ కార్యనిర్వహణ రవీందర్ గుప్తా,జూనియర్ అసిస్టెంట్ రాములు,ధర్మకర్తల,భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

చిత్తలూరు ప్రసాద్ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

జిల్లా పి ఆర్ టి యు అధ్యక్ష ,కార్యదర్శులు.

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

సత్తుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తలూరు ప్రసాద్ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని జిల్లా పి ఆర్ టి యు అధ్యక్ష ,కార్యదర్శులు మోత్కూరు మధు,రంగారావులు జిల్లా విద్యాశాఖ అధికారికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం పాఠశాల విద్యార్థుల్ని పిక్నిక్ తీసుకు వెళ్లినందు కుగాను,పాఠశాలలో లైన్స్ క్లబ్ వారిని సన్మానించి నందుకుగాను గత నెల 11వ తేదీన జిల్లా విద్యాశాఖ అధికారి సస్పెండ్ చేశారని వారు తెలిపారు.జిల్లా విద్యాశాఖ అధికారి మొండివైఖరితో అసంబక ఆధారాలతో సస్పెండ్ చేయడం విచారక రమని ఆయన వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శన చేస్తామని వారు హెచ్చరించారు.

పోలీస్ లపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి నల్ల కండువాలతో శాసన మండలిలోకి ప్రవేశిస్తున్న బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ లను పోలీస్ లు అడ్డుకోవడంతో పోలీస్ లకు వీరికి మధ్య వాగ్వాదం జరిగింది. నల్ల కండువాలు ధరించి రావడంతో పోలీస్ లు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ నల్ల కండువాలు కాదు నల్ల చొక్కలు కూడా ధరించి వెళ్తామని మా సభ మా ఇష్టం అనీ పోలీస్ లపై మండిపడ్డారు.

మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా 'ఎర్రజొన్న' కు పూర్తి స్థాయి ధర

సీడ్ కంపెనీల ప్రతినిధులతో సమావేశంలో కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

క్వింటాకు రూ. 3500 లకు తగ్గకుండా ధర చెల్లిస్తామని ట్రేడచెల్లిస్తామనీ, ఎర్రజొన్న కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ రేటుకు అనుగుణంగా ధరను చెల్లిస్తూ పంటను సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీడ్ కంపెనీల ప్రతినిధులకు సూచించారు. ఎర్రజొన్న దిగుబడులు చేతికందుతున్న నేపథ్యంలో, శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డితో కలిసి కలెక్టర్ వ్యవసాయ అధికారులు, విత్తన వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. రైతులతో కుదుర్చుకున్న బైబ్యాక్ ఒప్పందానికి కట్టుబడి కొనుగోళ్లు జరగాలని, ఒకవేళ రైతులు బయట మార్కెట్లో ఎక్కువ ధరకు ఇతర ట్రేడర్లకు పంట అమ్ముకోవాలని భావిస్తే వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుత సీజన్ లో ఎర్రజొన్న సాగు చేసిన విస్తీర్ణం, పంట దిగుబడులు, రైతులతో ఆయా కంపెనీల వ్యాపారులు కుదుర్చుకున్న ఒప్పందం, స్వేచ్ఛ విఫణిలో ఎర్రజొన్న పంటకు లభిస్తున్న ధర, మార్కెట్ డిమాండ్ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి సేకరించిన ఎర్రజొన్న పంటను ఢిల్లీ, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తామని, అక్కడ ఎర్రజొన్నను పశువులకు దాణాగా వినియోగిస్తారని సీడ్ కంపెనీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈసారి పంటకు మార్కెట్లో ఆశించిన రీతిలోనే ధర పలుకుతోందని తెలిపారు. పంట వెరైటీలను బట్టి క్వింటాకు రూ. 3500 నుంచి రూ.4300 వరకు ధర లభిస్తుండగా, తాము కూడా రైతులతో అదేరీతిలో బైబ్యాక్ ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడిప్పుడే పంట కోతలు ప్రారంభం అయ్యాయని, మరో పక్షం రోజుల తరువాత పెద్ద ఎత్తున దిగుబడులు చేతికందుతాయని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా గతేడాది తరహాలోనే ఈసారి కూడా రైతుల నుంచి మద్దతు ధరకే ఎర్ర జొన్న పంటను సేకరిస్తామని, సీజన్ చివరి దశ వరకు కూడా క్వింటాకు కనీస మద్దతు ధరగా రూ. 3500 వరకు చెల్లిస్తామని ట్రేడర్లు స్పష్టమైన హామీ ఇచ్చారు.రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి..ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. ఏ.ఓలు, ఏ.ఈ.ఓలను అప్రమత్తం చేసి ఎర్రజొన్న క్రయవిక్రయాలను నిశితంగా పరిశీలన జరిపించాలని, ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఎక్కడ కూడా వ్యాపారులు కూడబలుక్కుని ధర తగ్గించారనే ఫిర్యాదులు రాకూడదని, మార్కెట్ డిమాండ్ ను అనుసరిస్తూ రైతులకు పూర్తి స్థాయిలో ట్రేడర్లు ధర చెల్లింస్తున్నారా లేదా అన్నది పరిశీలించాలని అధికారులకు హితవు పలికారు. ఎవరైనా వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి రైతులను మోసగించే చర్యలకు పాల్పడితే జిల్లా యంత్రాంగం ఉపేక్షించబోదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలకు తావులేకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఏ.డీ.ఏలు, ఏ.ఓలు, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పరీక్ష రాసే కేంద్రంలో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

ఈ నెల 11వ తేదీన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024-2025 విద్యా సంవత్సరానికి 5వ తరగతి లో చేరబోయే విద్యార్థుల కోసం ప్రవేశ పరీక్ష నిర్వ హించనున్నట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు.ఈ ప్రవేశ పరీక్ష ఏర్పాట్లపై ఆయా పాఠశాలల్లో ప్రిన్సిపాల్లతో కామారెడ్డి కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 11 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 3986 మంది విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్ష రాయనున్నారని చెప్పారు. ప్రవేశ పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు హాల్ టికెట్లు వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చునని సూచించారు. విద్యార్థులు సకాలంలో అనగా 11వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు సంబంధిత పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని కోరారు.ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు బ్లాక్,బ్లూ పెన్,హాల్ టికెట్, ప్యాడ్ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. సమావేశంలో ప్రిన్సిపల్స్ నరసింహారెడ్డి, రాధిక రెడ్డి , పరీక్షల విభాగం అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 10-02-2024

ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే మేధావులు

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ఏదైనా సాధించి చూయించేది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులేనని, వారిని తీర్చిదిద్దుతున్న ఉపాధాయుల సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఎంతో మంది మేధావులు,ప్రముఖులుగా గుర్తింపుపొందిన వారు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులేనని చెప్పుటకు ఇంతో గర్వంగా ఉందన్నారు. పి.ఆర్.టి.యు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోగల పిఆర్ టియు భవన్ లో రెడ్ క్రాస్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మాట్లాడుతూ.ఏ రంగంలో రాణించాలన్న చదువు అవసరమని అన్నారు.నేడు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్య అందిస్తున్నదని అన్నారు. మన పిల్లలను మనం తక్కువ అంచనా వేయరాదని,విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ ప్రణాళి కాబద్ధంగా చదువు చెప్పాలని హితవు చెప్పారు. అంతర్జాలంలో (ఆన్ లైన్) తరగతులకు సంబంధించి పుష్కలమైన సమాచారం లభించినా ఉపాధ్యాయులు ఇచ్చే శిక్షణా వ్యవస్థకు ఎంతో ప్రాధాన్య ముందన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన ఎలా చేయాలో నేర్పడంతో పాటు క్రమ శిక్షణ, సత్ప్రవర్తనతో సమాజంలో ఎలా మెలగాలి,కష్టపడే మనస్తత్వం వంటి అంశాలు నేర్పుతారని అన్నారు. పిఆర్ టియు సంఘం అనేక సామాజిక కార్యక్రమాలతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందువరుసలో ఉందని అన్నారు. నేడు 150 మంది ఉపాధ్యాయులు రక్తదానం చేయడంపట్ల వారిని అభినందించారు. ఈ సందర్భంగా అత్యధికంగా రక్తదానం చేసిన గోవర్ధన్, సుధారాణి, శ్రీధర్ గౌడ్, జమీల్, వెంకట రమణలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ రాజు, పిఆర్ టియు అధ్యక్షులు దామోదర్ రెడ్డి, కార్యదర్శి కుషాల్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లకు లక్ష్యాలను పూర్తి చేసేందుకు గడువు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

గత ఖరీఫ్ సీజనుకు సంబంధించి పెండింగ్ ఉన్న 28,146 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని భారత ఆహార సంస్థకు పెట్టుటకు ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు గడవు పొడగించిందని, ఈ సద వకాశాన్ని మిల్లర్లు ఉపయోగించుకొని వంద శాతం లక్ష్యం సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తో కలిసి సి.ఏం.ఆర్.పెండింగ్ ఉన్న (26) రైస్ మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటి వరకు 91 శాతం సి.ఏం.ఆర్.లక్ష్యాన్ని సాధించామని,మరో 9 శాతాన్ని ఈ నెలాఖరులోగా అధిగమించుటకు రైస్ మిల్లర్లు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు.ఈ నెల 15 న పురోగతిని తిరిగి సమీక్షిస్తానని లక్ష్యం దిశగా సాగని మిల్లులపై క్రిమినల్ కేసులు పెట్టి ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరించారు.ఇటీవలే భారత ఆహార సంస్థ జనరల్ మేనేజర్ తో మాట్లాడి 19 వేల మెట్రిక్ టన్నుల కామన్ వెరైటీ ధాన్యాన్ని అందించుటకు అంగీకారం పొందామని మిల్లర్లకు మంచి అవకాశమని అన్నారు. మరాడించిన బియ్యాన్ని(కస్టం మిల్లింగ్ రైస్)భారత ఆహార సంస్థకు అందించుటకు ఇప్పటికే నాలుగు సార్లు గడవు పొడగించినా అందించడంలో జాప్యంపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని,ఇకనైనా మిల్లర్లు అట్టి తీవ్రతను గుర్తించి తమ మిల్లులలో బియ్యం మరాడించి కానీ,లక్ష్యం చేరిన ఇతర మిల్లులతో టైఅప్అయి లక్ష్యం పూర్తి చేరు కోవాలన్నారు.లేకుంటే వచ్చే సీజనుకు ధాన్యం కేటాయించకపోవడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆస్తులు జప్తు చేస్తామని,తద్వారా పేరు ప్రతిష్టలు కోల్పోయే ప్రమాద ముందని, కాబట్టి విశ్వసనీయత,కోల్పోకుండా పెండింగ్ సి.ఏం.ఆర్.ను ఎఫ్.సి.ఐ.కి అందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, సహాయ పౌర సరఫరాల అధికారి నిత్యానందం,డిప్యూటీ తహసీల్దార్లు,రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

టైమ్స్ఆఫ్ వార్త-బ్యూరో: మహబూబాబాద్ జిల్లాలోని

ఎన్టీఆర్ స్టేడియంలో ఫిబ్రవరి 2వ తేదీన జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో దంతాలపల్లీ మండలం ధాట్ల గ్రామ ఉన్నత పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థిని బయ్య ఉదయశ్రీ అండర్-12 వయసు విభాగం షాట్ పుట్ లో ప్రథమ స్థానం, 7వ తరగతి విద్యార్థిని జటంగి త్రిష ద్వితీయ స్థానాలలో విజయం సాధించి, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు కంచర్ల ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... షాట్ పుట్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఉదయశ్రీ, త్రిషలను అభినందించి, రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని గెలిచి, బంగారు పథకాన్ని సాధించాలని, అలాగే జాతీయ స్థాయికి ఎంపిక కావాలని చిన్నారులిద్దరినీ ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆశీర్వదించారు. అనంతరం ఈ విజయానికి కారకులైన వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ ని కృష్ణయ్య, ఉపాధ్యాయబృందం అభినందించారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఫిబ్రవరి 10, 11వ తేదీలలో భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సంజయ్ కుమార్, విజయ్ కుమార్, రమేష్, ప్రేమ్ కుమార్, స్వప్న, మంజుశ్రీ, మాధవి, రిషిత పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కి భారతరత్న అందిచడం హర్షణీయం

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

మాజీ భారత ప్రధాని పీవీ నరసింహారావు కు కేంద్రప్రభుత్వం భారత అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించడం ఆనందదాయకం అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హాన్మండ్లు యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బలమైన భారతదేశాన్ని నిర్మించడంలో వఆయన చేసిన అమూల్యమైన సేవలకు ఇదే నిజమైన గుర్తింపుగా భావిస్తూ స్వాగతిస్తున్నాం అని తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ తరపున ప్రధాని నరేంద్రమోదీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ స్వాతంత్ర్య కోసం నిజాంపై పోరాడిన పోరాట యోధుడిగా నిలవడమే కాకుండా దేశంలో ఆర్థిక సంస్కరణలకు పునాదులు వేసిన పీవీ నరసింహారావు కి భారతరత్నతో గౌరవించడం హర్షణీయం అన్నారు.దేశానికే కాకుండా ప్రపంచానికి అత్యున్నత సేవలందించిన మహానుభావులకు భారతరత్నతో గౌరవించుకోవడం నిజమైన గౌరవం అని పేర్కొన్న .రేంద్ర మోదీ ప్రభుత్వం ఎటువంటి సిఫార్సులు లేకుండా అసలైన రత్నాలకు భారతరత్నతో గౌరవించడాన్ని స్వాగతిస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు.

భగీరథ నీళ్లు లేక ప్రజల ఇబ్బందులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీలకు గత 4రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్ అయింది. గ్రామ పంచాయతీ ట్యాంకర్లు ఉన్నా సరిపడా నీరు సరఫరా చేయడంలేదు. దీంతో స్థానికులు గత్యంతరం లేక పాత మినీ వాటర్ ట్యాంకులు,వ్యవసాయ బోర్ల నుంచి నీటిని తెచ్చుకొం టున్నారు.నాలుగు రోజులుగా నల్లా నీళ్లు రాకున్నా పట్టించుకునే వారు లేరని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా,సింగూరు నీటి పంప్ వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ జాయింట్ తెగిపోయి లీకేజీ అవుతుందని,దీంతో భగీరథ నీటి సరఫరా ఆగిపో యిందని భగీరథ అధికారి తెలిపారు. సింగూరులో మరమ్మత్తులు పూరయ్యాక భగీరథ నీరు అన్ని గ్రామాలకూ సరఫరా అవుతుందని ఆయన చెప్పారు. గతంలో సైతం సింగూరు వద్ద ఇలాంటి ఘటన జరిగితే 10 రోజుల పాటు నీటి సరఫరా లేకుండా పోయిందని, ఇటీవల జమ్లం వద్ద పైప్ లైన్ షిఫ్టింగ్ వల్ల మూడురోజుల పాటు నీటి సరఫరా బంద్ కాగా ఇప్పుడు సింగూరులో పైప్ లైన్ లీకేజీ వల్ల మరెన్ని రోజుల పాటు భగీరథ నీటి సరఫరా ఉండదో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

నెంబర్ ప్లేట్ లేని వాహనాల పై ప్రత్యేక దృష్టి

- జిల్లా ఎస్పీ బాలస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, నెంబర్ ప్లేట్ సరిగ్గా లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని మెదక్ ఎస్పీ బాలస్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు తన వాహనానికి తప్పని సరిగా నెంబర్ ప్లేట్ బిగించాలని చాలా వరకు రోడ్డు ప్రమాదాలు అతి వేగం, ట్రాఫిక్ నియమాలు పాటించ కపోవడం వల్ల జరుగుతున్నాయని, ప్రతి ప్రయా ణికుడు నియమ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగ్య స్వామ్యం కావాలని కోరు కుంటున్నానని తెలిపారు.

గుండెపోటుతో జి పి ట్రాక్టర్ డ్రైవర్ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త రామాయంపేట మెదక్

మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ పంచాయతీ లో ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న తుడుం స్వామీ వయసు 55 ఉదయం ట్రాక్టర్ తీసుకొని చెత్త సేకరణకు వెళ్లారు. తుడుం స్వామి పంచాయతీ కార్యాలయం వద్ద కింద పడి అక్కడికక్కడనే మృతి చెందాడని తోటి గ్రామ పంచాయతీ కార్మికులు తెలిపారు. స్వామీ ది నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని జి పి కార్మికులు కోరారు.

దళిత యువతిని వివస్త్రను చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన

- దళిత, విద్యార్థి సంఘాల డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

దళిత యువతిని వివస్త్రను చేసి మానవత్వాన్ని మరిచి అమానవీయంగా ప్రవర్తించిన నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత ప్రజా, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం దళిత సంఘాల బృందం బాధితులను, పోలీసులను కలిసి సంఘటన వివరాలను తెలుసకున్నారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల బాబు, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టంగి బాలరాజు, భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్, బామ్ సేఫ్ జిల్లా అధ్యక్షులు సాయి గౌతమ్, తదితరులు మాట్లాడుతూ ఈ నెల 4 నాడు రామారెడ్డి పోలీస్ స్టేషను పరిధిలోని ఇసన్నపల్లి గ్రామంలో దళిత యువతి కుటుంబం నివసిస్తున్న గది పై దాడి చేసి దళిత యువతిని వివస్త్రను చేసి దాడి చేశారు. రాత్రి దాడి చేసి మాచారెడ్డి మండలం అక్కపూర్ లో గాంధీ విగ్రహం వద్ద రాత్రంతా స్థంభానికి కట్టెసి హింసించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధితులు మాచారెడ్డి పోలీస్ స్టేషను కు బాధితుల వెళ్ళితే జిరో ఎఫ్ఐర్ చెయకుండా మా పరిధిలో రాదని చెప్పడం తగదన్నారు. తర్వాత రామారెడ్డి పోలిస్ స్టేషను కు వెళ్ళితే కేసు నమోదు చెయకుండా నిర్లక్ష్యం చెశారన్నారు. తర్వాత జిల్లా పోలిసు ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకవెళ్ళగా ఎట్టకేలకు కేసు నమోదు చేశారు. నిందితుల పై ఐపిసి సెక్షన్ లతో పాటు ఎస్సీ, ఎస్టీ, అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చెయాలని డిమాండ్ చేశారు. సంఘటనలో పాల్గొన్న వారందరి పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది నిందుతులను తప్పిస్తున్నారనె అనుమానం వస్తున్నందున అందరిని అరెస్టు చేయాలన్నారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విడియోలను వైరల్ చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు స్వామి, నారాయణ, స్వామి, తదితరులు పాల్గొన్నారు

రోడ్డు విస్తరణ పనులను సమన్వయంతో పూర్తి చేయాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఎల్లారెడ్డి - రుద్రూర్ సెక్షన్ లో రోడ్డు విస్తరణకు సంబంధించి అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, సకాలంలో పనులు పూర్తయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో శుక్రవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఎన్.హెచ్ 765డి పరిధిలోని ఎల్లారెడ్డి - రుద్రూర్ సెక్షన్ లో రోడ్డు వెడల్పు పనులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. రెండు లేన్ల రోడ్డు విస్తరణ పనుల కోసం వర్ని వద్ద 9.4638 హెక్టార్ల అటవీ భూమిని మళ్లించాల్సి ఉందన్నారు. ఈ మేరకు రోడ్డు విస్తరణ పనుల కోసం భూమిని సేకరించడంలో సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, ఎకో - టూరిజం ఈ.డీ రంజిత్ నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగోరావు, ఈ-సెక్షన్ సూపరింటెండెంట్ వేణు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త పెద్ద శంకరంపేట్ మెదక్

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం లో గల స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విట్టల్ నాయక్ తెలిపారు. ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ నెల 22 లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 7 న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. 25 న అడ్మిషన్ జాబితా ప్రకటిస్తామన్నారు. పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ విటల్ నాయక్ కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 10-02-2024

రికార్డుల నిర్వహణ తీరును పెంచాలి ...

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

గ్రామపంచాయతీ రికార్డులను రోజు వారీగా పరిశీలిస్తూ నిర్వహణ తీరును మెరుగుపరచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ఆదేశించారు.శుక్రవారం అదనపు కలెక్టర్ గ్రామాలలోని మౌలిక వసతుల కల్పనలో భాగంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో నెల్లికుదురు మండలంలోని వావిలాల గ్రామాన్ని సందర్శించి గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్వాడి కేంద్రం, మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల, పాఠశాలలోని మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన పథకం, నర్సరీ, వైకుంఠధామం ల నిర్వహణ తీరును సందర్శించి పరిశీలించారు. ముందుగా గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డుల ను తనిఖీ చేశారు. టాక్స్ కలెక్షన్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. 100% చేపట్టాలన్నారు. రికార్డులలో నమోదు వెంటనే చేయాలని జాప్యం తగదన్నారు. గ్రామంలో పర్యటిస్తూ పారిశుద్ధ్యం పనితీరును పెంచాలని అధికారులకు తెలియజేశారు. అదే గ్రామంలోని మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల సందర్శించి అంగన్వాడీ కేంద్రం పనితీరును పరిశీలించారు.

అనంతరం పాఠశాలలోనే ఒకటవ తరగతి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు.మరుగుదొడ్లు మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాలను పరిశీలించి నర్సరీని సందర్శించారు నర్సరీ నిర్వహణ పెంచాలని నిర్వాహకులకు సూచించారు. ప్రక్కనే ఉన్న వైకుంఠధామం సందర్శించి దహన సంస్కారాలు కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు సిగ్రీ గేషన్ షెడ్ సందర్శించి చెత్త విభజనను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సెగ్రీ గేషన్ షెడ్ లో చెత్త విభజన రోజువారీగా జరగాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ప్లాస్టిక్ వస్తువులు వినియోగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.అదనపు కలెక్టర్ వెంట నెల్లికుదురు ఎంపీడీవో శేషాద్రి, పంచాయతీ సెక్రెటరీ నాగజ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన బాన్సువాడ రూరల్(సీ.ఐ)సత్యనారాయణ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన

విద్యార్థి సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్,మావురం శ్రీకాంత్.....

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ రూరల్ (సీ.ఐ) గా బాధ్యతలు చేపట్టిన సంపంగి సత్యనారాయణ గౌడ్ నూ ఏఐఎస్బి – టి ఎన్ వి ఎస్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్,మావురం శ్రీకాంత్ బాన్సువాడ రూరల్ (సీ.ఐ) సత్యనారాయణ గౌడ్ నూ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువా కప్పి పూలబొకే అందజేసి (సీ.ఐ) కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన (సీ.ఐ) సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం 24 గంటలు అందుబాటులోనే ఉంటానని,ఏదైనా ఆపద వస్తే,అవసరమైతే అర్ధరాత్రి కూడ ఫోన్ చేయవచ్చని ఆయన తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమం లో ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి, జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఏడుపాయల దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్

మెదక్ జిల్లా కేంద్రం పరిధిలో ఉన్న ఏడుపాయల వన దుర్గ మాతను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు శుక్రవారం మాఘమ అమావాస్య సందర్భంగా సతి సమేతంగా వచ్చి అమ్మవారిని దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి చైర్మన్ సతిల బాలగౌడ్, ఈ ఓ మోహన్ రెడ్డి శాలువాలతో సత్కారించారు. ఎమ్మెల్యే వెంట పాపాన్నపేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా విద్యార్థినిలకు ఆరోగ్య శిబిరం నిర్వ హించారు.ఈ సందర్భంగా విద్యార్థినులందరికీ ఆర్బిఎస్ టెస్టు చేపట్టారు. అనంతరం ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్తో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థినిలు,ఆరోగ్య పాల్గొన్నారు.

నేడే బాన్సువాడలో ఘనంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

మాజీ శాసన సభ సభాపతి, మాజీమంత్రి, అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే, బాన్సువాడ శాసన సభ్యులు , పోచారం శ్రీనివాసరెడ్డి రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం బాన్సువాడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం (సార్ ఇంటి)వద్ద ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని బారాస బాన్సువాడ పట్టణ అధ్యక్షుడు పాత బాలకృష్ణ గుప్తా, ప్రధాన కార్యదర్శి గదుమల లింగమేశ్వర్ ముదిరాజులు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు పోచారం కేకే కట్ చేస్తారు, ఆ తరువాత బ్లడ్ డొనేషన్ క్యాంప్, ఆ తరువాత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరుగుతుంది అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీఅభిమానులు సకాలంలో వచ్చి కార్యక్రమాన్ని విజయంతం చేయగలరని బాన్సువాడ బిఆర్ఎస్ పార్టీ తరపున విజ్ఞప్తి చేయడం జరుగుతుంది అని వారు పేర్కొన్నారు.

అంతరాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లాలో చుట్టు పక్కల ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలు దొంగతనాలు జరుగుతున్నందున, కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ, అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి సూచనల మేరకు డి ఎస్పి ప్రకాష్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, కామారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ సి ఐ చంద్రశేఖర్ రెడ్డి, సి సి ఎస్ సిఐ, యస్.ఐ సిబ్బంది, బృందాలుగా ఏర్పడి నేరస్తులను పట్టుకోవడానికి, ప్రయత్నాలు చేస్తుండగా, నమ్మదగిన సమాచారం మేరకు తేదీ 08.02.2023 గురువారం కామారెడ్డి పట్టణ కేంద్రంలో నిజాంసాగర్ "%శ%" రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా వచ్చిన ముగ్గురు నేరస్తులను పోలీసులు ఆపి వాహన సంబందిత పత్రాలు లేకపోవడంతో, వారు పోలీసు నుండి తప్పించుకొనే ప్రయత్నము చేయగా, వెంటనే పోలీసు సిబ్బంది నిర్బంధించి, విచారించగా తాము మొత్తం (29) బైక్ లను కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ జిల్లాలలో పలుచోట్ల దొంగతనాలు చేసినట్లుగా నేరాలను ఒప్పుకున్నారు. మొత్తం 29 ద్విచక్ర వాహనాలు దొంగిలించినట్లు, వాటి విలువ సుమారు రూ. 40,00,000/- ఉంటుందన్నారు. వీటిలో 12 బుల్లెట్ లు, 12 పల్సర్ లు, 1 ఆక్టివ బండి, 1 గ్లామర్, 1 హెచ్ ఎఫ్ డీలక్స్, 1 స్ప్లెండర్, 1 టివిఎస్ స్టార్ సిటి కలవు. ఈ కేసులను అతి తక్కువ సమయములో చాకచక్యముగా వ్యవహరించి ఛేదించిన కామారెడ్డి పట్టణ సిఐ చంద్ర శేఖర్ రెడ్డి ని, సిసిఎస్ సి ఐ మల్లేశ్ గౌడ్, శ్రీనివాస్, ఎస్ ఐ లు ఉస్మాన్, శ్రీరామ్, సిబ్బంది రాజేశ్వర్, సురేందర్, సయీద్, కిషన్, గణపతి, శ్రవణ్, రాజేందర్, కర్ణాకర్, రాజు, విశ్వనాథ్, రమేశ్, నరేశ్, భాస్కర్, రవి, నవీన్ లను జిల్లా ఎస్పి సింధు శర్మ అభినందించారు.

బాన్సువాడల్లో ఉన్న అబ్యాస ప్రైవెట్ స్కూల్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నుంచి సాయంత్రం పిల్లలనూఇంటికితీసుకెళుతున్న తున్న స్కూల్ వ్యాన్ డ్రైవర్ అధికా స్పీడ్ ల్లో డ్రైవింగ్ మధ్యల్ చెర్ ల్లో గమనించిన విద్యార్థుల తల్లీ,తండ్రులు , టి ఎన్ వి ఎస్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ స్కూల్ వ్యాన్ అపివేశారు.ఈ స్కూల్ వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం ఎందుకు అంత స్పీడ్ నీవల్ల విద్యార్థుల జీవతలతో ప్రాణాలు చెలగాటం ఆడుతున్నారని ప్రశ్నించగా అంత మా ఇష్టం మీరు ఎవరరు అన్ని ఉల్టా మాకే ప్రశ్నించిన ఈ స్కూల్ వ్యాన్ డ్రైవర్. అందుకని బాధ్యత లేకుండా వ్యవహరించే ఈ అబ్యాస ప్రైవెట్ పాఠశాల యాజమాన్యంపై, ఈ స్కూల్ వ్యాన్ డ్రైవర్ నూ వెంటనే తొలగించాలని విద్యార్థుల తల్లీ,తండ్రులు టి ఎన్ వి ఎస్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ మండల విద్యాధికరిని కోరారు. లేనియెడల తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ధీర్ఘ కాలంగా ఉన్న సమస్యను పరిష్కరించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ఎల్లారెడ్డి నియోజక వర్గం ఎల్లారెడ్డి మండలం సాతేలి గ్రామస్థులు తమ గ్రామంలో రేషన్ షాపు లేకపోవడంతో పక్క గ్రామానికి వెళ్లి రేషన్ అందుకుంటున్నామని, మా గ్రామంలో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు, ఉప సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్ తో వివరించారు. వెంటనే స్పందించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అడిషనల్ కలెక్టర్, అర్ డి ఓ కు తెలిపారు. సాతెలి గ్రామంలో రేషన్ షాపు ఏర్పాటు చేయమని ఆదేశించారు. మదన్ మోహన్ ఆదేశాలకు సాతెలి గ్రామంలో రేషన్ షాపు ఏర్పాటు చేసారు. గ్రామస్థులు రేషన్ షాపులో శుక్రవారం సరుకులు తీసుకుని,సుధీర్ఘమైన గ్రామ సమస్యను తీర్చినందుకు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గర్భిణీకి రక్తదానం చేసిన శాంతినికేతన్ ఉపాధ్యాయుడు

- జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాకులుజి

టైమ్స్ ఆఫ్ వార్త – కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ప్రియాంక అనే గర్భిణీ మహిళకు ఆపరేషన్ నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వ హకులను సంప్రదించారు. చిన్న మల్లారెడ్డి పరిధి లోని శాంతినికేతన్ పాఠ శాల ఉపా ధ్యాయుడు స్వామి సహ కారంతో వారికి కావలసిన బి పాజిటివ్ రక్తం సకాలంలో అందజేసారు. ఈ సందర్భంగా రక్తదాతను జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కె బి ఎస్ బ్లడ్ సెంటర్ టెక్నీషియాన్ జీవన్, వెంకట్, సంపత్ లు పాల్గొన్నారు.

ఆ వీడియో ఇప్పటిది కాదు : సీఐ కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ లో బాలుడిని కిడ్నాప్ జరిగిందంటూ వాట్సాప్ లో వైరల్ అవుతున్న వీడియో ఇప్పుడు జరిగింది కాదని బాన్సువాడ సీఐ కృష్ణ శుక్రవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. 2017లో టీవీలు పత్రికల్లో ప్రసారమైన వీడియో క్లిప్లను వాట్సాప్ లలో అప్లోడ్ చేసి భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని, అలాంటి అసత్య ప్రచారం నమ్మ వద్దన్నారు ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనబడితే 100 కు డయల్ చేయాలని చెప్పారు. ఇప్పటివరకు అలాంటి సమాచారం తమకు అందలేదని సీఐ కృష్ణ స్పష్టం చేశారు.

నేడే బాన్సువాడ మండలంలోని పలు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి సుడిగాలి పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి లో పునర్నిర్మానంలో భాగంగా బాన్సువాడ గ్రామీణ మండలంలోని పలు గ్రామాలలో సుడిగాలి పర్యటన చేపట్టి నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు వేసి కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపానున్నట్లు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా బాన్సువాడ ఇంచార్జ్ బోయిడి లక్ష్మణ్ ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి 10:45 నిమిషాల వరకు క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని, 11 గంటలకు దేశపెట్ గ్రామ కమిటీ ఎన్నిక 12 గంటలకు సోమేశ్వర గ్రామ కమిటీ ఎన్నిక, సాయంత్రం మూడు గంటలకు బోర్లం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన, మూడు గంటల 30 నిమిషాలకు బొర్రం క్యాంప్ గ్రామ కమిటీ ఎన్నిక, సాయంత్రం నాలుగు 15 నిమిషాలకు జక్కలదని తాండ గ్రామ కమిటీ ఎన్నిక, సాయంత్రం 5 గంటలకు కొయ్యగుట్ట తండా గ్రామ కమిటీ ఎన్నిక ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు అందుబాటులో ఉన్న పార్టీ కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

వైభవంగా ప్రభుస్వామి ఉత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్తా- సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని దగ్గి గుట్టపై వెలసిన ప్రభుస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. స్వామివారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతి సంవత్సరం మాఘమా అమావాస్య రోజున ఈ ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి భక్తులు భారీగా పాల్గొన్నారు

బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

హైదరాబాద్,ఫిబ్రవరి9 : ఆటోవాలాలకు న్యాయం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్లకార్డులు పట్టుకుని అసెంబ్లీ వద్ద ధర్నా చేశారు. అనంతరం శాసనసభకు ఆటోలలో వచ్చా రు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో వాలాలకు న్యాయం చేయాలని, ఆత్మహత్య చేసుకున్న ఆటో వాలా కుటుంబాలకు రూ. 15 లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, రాష్ట్ర బ్జడెట్లో ఆటోవా లాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 10-02-2024

పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

- వైకుంఠధామాల్లో సమస్యలు లేకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

గ్రామాల్లో ప్రతిరోజు పారిశుద్ధ్య చర్యలు చేపట్టి పల్లెలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. స్పెషల్ పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగంగా శుక్రవారం చంద్రుగొండ మండలంలో కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె రహదారి పక్కన చెత్తను చూసి చెత్త చెదారం వెంటనే తొలగించాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలపై అధికారులు పర్యవేక్షణ చాలా అవసరం అన్నారు. గ్రామాలు శుభ్రంగా ఉండేలా చూడాలని ఆమె అధికారులను ఆదేశించారు. అక్కడి నుంచి తిప్పనపల్లి వైకుంఠధామంను పరిశీలించారు. వైకుంఠధామంలో మొక్కలు నాటారు. పారిశుద్ధ డ్రైవ్ లో భాగంగా వైకుంఠధామాలు, డంపింగ్ షెడ్ లలో చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. మూడు రోజుల నుంచి పారిశుద్ధ్య పనులు బాగానే జరుగుతున్నాయని ఆమె అన్నారు. అనంతరం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉన్న సమస్యల గురించి జెడ్పిటిసి సభ్యుడు కొనగండ్ల వెంకటరెడ్డి కలెక్టర్ కు తెలియజేశారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో పాఠశాల ఆవరణ అంతా చదును చేయాలని కలెక్టర్ ప్రియాంక అల పంచాయతీరాజ్ శ్రీనివాసరావుని ఆదేశించారు.వర్షం వస్తే పాఠశాలలో నీరు నిలుస్తున్నాయని నీళ్లు నిలువకుండా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి కలెక్టర్ని కోరారు. నీళ్లన్నీ మురుగు కాలువ ద్వారా బయటికి వెళ్లేలా చూడాలన్నారు పాఠశాలలో మూత్రశాలలు,మరుగుదొడ్లు, ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు.వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ పంచాయతీ ఏఈ ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మి రమాకాంత్,మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవ రావు,తహశీల్దార్ మహ్మద్ సాదియా సుల్తానా, ఎంపీడీవో రేవతి, ఎంపీపీ బానోత్ పార్వతి, ఎంపీటీసీలు ధారా వెంకటేశ్వరరావు,లంక విజయలక్ష్మి,ఎంపీఓ తోట తులసీరామ్, పంచాయతీరాజ్ డీఈ సత్యనారాయణ, పాల్గొన్నారు.

గ్రంథాలయం నిర్మాణానికి స్థలం కేటాయించండి కలెక్టర్ కు వినతిపత్రం

చంద్రుగొండ టైమ్స్ అఫ్ వార్త

చంద్రుగొండ మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో గ్రామ జ్యోతి పథకం ద్వారా ప్రభుత్వ పురాతన భవనాలను కూల్చివేయడం జరిగిందని ప్రస్తుతానికి ఆ భూములు నిరుపయోగంగా ఉన్నాయని. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గ్రంథాలయ నిర్మాణానికి ఆ స్థలాలు కేటాయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ను టిడిపి నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం చంద్రుగొండ పర్యటనలో ఉన్న జిల్లా కలెక్టర్ ను టిడిపి నాయకులు కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. చంద్రుగొండ లో గ్రంథాలయము అద్దె భవనంలో కొనసాగుతున్నదని అది కూడా ఇరుకుగా ఉండటం వల్ల విద్యార్థులు, పాటకులకు, చదువుకునే వీలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే పలు గ్రామాల నుంచి వివిధ పనుల నిమిత్తం పదుల సంఖ్యలో మండల కేంద్రానికి మహిళలు వస్తున్నారని. వారికి కనీస అవసరాలు అయినా టాయిలెట్లు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఖాళీగా ఉన్న స్థలాలను గ్రంథాలయానికి, టాయిలెట్ల, నిర్మాణానికి కేటాయించాలని కోరారు. అలాగే అయ్యన్నపాలెం గ్రామంలో గత ప్రభుత్వం రెండు ఎకరాల స్థలం స్మశాన వాటికకు కేటాయించడం జరిగిందన్నారు.అట్టి స్థలానికి వెళ్లేందుకు కనీసం రహదారి లేకపోవడంతో అంత్యక్రియలు నిర్వహించడం ఇబ్బందికరంగా మారిందన్నారు.వెంటనే స్మశాన వాటికకు వెళ్లేందుకు దారిని కేటాయించాలని కోరారు. వీటన్నిటిని సానుకూలంగా స్పందించిన కలెక్టర్ దీనిపై నివేదికను తయారు చేసి పంపించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు, కిలారు ప్రసాద్,బి పరమేశ్వరరావు, సిహెచ్ కిరణ్,కిలారి వెంకటేశ్వర్లు,డి వెంకటేష్,పాల్గొన్నారు.

పబ్లిక్ పరీక్షల దృష్ట్యా ఉపాధ్యాయులు సెలవులు తీసుకోవద్దు

- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్

టైమ్స్ అఫ్ వార్త చంద్రుగొండ

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతున్నాయని నెల పదిహేను రోజులు పాటు ఉపాధ్యాయులకు ఎలాంటి సెలవులు ఇవ్వరాదని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కృష్ణకుమారిని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ప్రియాంక అల మాట్లాడారు. ఇన్ని రోజులు చదివినది ఒక ఎత్తు ఇప్పుడు ఈ నెల రోజులు చదివేది మరొక ఎత్తని విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. లక్ష్యం నిర్ణయించుకొని చదవాలన్నారు. ప్రతి ఒక్కరు ఒక డాక్టర్ ఇంజనీర్ కావాలని గోల్ తో చదువుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహిస్తున్నారా అని ఉపాధ్యాయులను అడిగారు. అదనపు తరగతులు నిర్వహిస్తున్నామని అలాగే విద్యార్థులకు అల్పాహారం పెడుతున్నామని ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మి రమాకాంత్, మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, తహశీల్దార్ మహ్మద్ సాదియా సుల్తానా, ఎంపీడీవో జి రేవతి, ఎంపీపీ బానోత్ పార్వతి, జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీలు ధారా వెంకటేశ్వరరావు, లంక విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు

వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో భారీగా కదిలిన తెలుగు తమ్ముళ్లు.

టైమ్స్ అఫ్ వార్తబోనకల్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభించిన నిజం గెలవాలి కార్యక్రమం సందర్భంగా శుక్రవారం కృష్ణాజిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిపోలు గ్రామానికి నారా భువనేశ్వరి విచ్చేయగ ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు డా.వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని,అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రావుట్ల సత్యనారాయణ ,సాదినేని హనుమంతరావు, నందమూరి సత్యనారాయణ ,మైనేని రవికుమార్,మామిళ్ల నరసింహారావు మామిళ్ళ లోకేష్ ,సాదినేని కొండలరావు,కంచర చిన్నప్ప,యనమద్ది ఆదయ్య,ఖమ్మం నాయకులు కేతినేని హరీష్,నున్నా నవీన్ చౌదరి,నల్లబోతు రంజీత్,సంద్ర రవికుమార్ చుండూరు రాజేశ్వరి చావా రామారావు,నల్లబోతు సత్యనారాయణ పద్మనాభుల నారాయణ, కర్నాటి అశ్వని కుమార్, మందపల్లి కోటి,చావా అజయ్,మధిర నాయకులు చేకూరి శేఖర్ బాబు, చెరుకూరి కృష్ణారావు,మేడేపల్లి రాణి యలమంచిలి శివ, బెజ్జం రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

గోవిందాపురం ఏ గ్రామంలో గ్రామ సభ

టైమ్స్ అఫ్ వార్తబోనకల్

మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో పంచాయతీ ప్రత్యేక అధికారి , సర్వశుద్ధి సరిత ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలలో భాగమైన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాలకు సంబంధించి అర్హులకు పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ నాయకులు గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ వాటిని ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద ఉన్న బోరు బావి దగ్గర నుండి వాటర్ ట్యాంక్ వరకు పైపులైన్ ఏర్పాటు, గ్రామంలో పాఠశాల నిర్మాణం, రెండు అంగన్వాడీ భవనాల మరమ్మత్తుల ప్రణాళికలు పంపించాలని ప్రత్యేక అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పరశురాం , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాగం పాపారావు, నాయకులు భాగం నాగేశ్వరరావు, భాగం శ్రీనివాసరావు ,కావూరి వెంకట్రావు ,షేక్ రంజాన్ వద్దిబోయిన ఉపేంద్ర, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ,ఫీల్డ్ అసిస్టెంట్లు మొదలగు వారు పాల్గొన్నారు.

ఐటిఐ అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఫిబ్రవరి 12న నిర్వహించూ జాతీయ అప్రెంటిస్ షిప్ మేళాను ఐటిఐ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ అప్రెంటిస్ షిప్ మేళాకు హైదరాబాద్ నుండి ఎంఎన్సి ప్రముఖ బహుళ జాతీయ కంపెనీలతోపాటు స్థానిక కంపెనీలు సైతం హాజరవు తున్నాయని తెలిపారు.ఐటిఐ పూర్తి చేసిన ఆసక్తిగల అభ్యర్థులు అప్రెంటిస్ షిప్ వెబ్ సైట్లో తమ పేర్లు నమోదు చేసుకొని,వారి రెస్యూమ్,బయోడేటా ఫొం, అప్రెంటిస్ రిజిస్ట్రేషన్ కాపీ,ఐటిఐ మార్కుల మెమో,ఎస్ఎస్సి మెమో, ఆధార్ కార్డ్,బ్యాంక్ పాస్ బుక్ కాపీ, రెండు ఫోటోలు ఇతర ధృవీకరణ పత్రాలతో అప్రెంటిస్ మేళాకు హాజరు కావాల్సిందిగా సూచించారు.మరిన్ని వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ జి.దేవానంద్ 7013 846573,కళాశాల సిబ్బంది పి.సునీల్ బాబు 9154549697 సంప్రదించాల్సిందిగా తెలిపారు.

బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ కు సన్మానం

టైమ్స్ అఫ్ వార్త చింతకాని

చింతకాని పోలీస్ స్టేషన్లో ఐదు సంవత్సరాలుగా సేవలు అందించిన కానిస్టేబుల్ మిద్దె వెంకటేశ్వర్లు ట్రాఫిక్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా మండలంలో ప్రజలకు సేవలు అందించాలరని అలాగే అసిస్టెంట్ రైటర్గా ఉండి,మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు అభినందించారు,ట్రాఫిక్ కానిస్టేబుల్ గా సేవలందించి మంచి ప్రమోషన్ పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామా రావు, శ్రీనివాస్,మలుసురు శ్రీనివాసరావు హెూంగార్డు భాస్కర్, దుర్గ ,డ్రైవర్ నాగార్జున పాల్గొన్నారు.

మాక్లూర్ గ్రామంలో,గావ్ చలో అభియాన్ - పల్లెకు పోదాం.

టైమ్స్ అఫ్ వార్త -మాక్లూర్.

మాక్లూర్ మండల కేంద్రంలో గావ్ చలో అభియాన్ – పల్లెకు పోదాం కార్యక్రమాన్ని, ప్రవాసి కార్యకర్త ముప్పెడ గంగారెడ్డి ఆధ్వర్యములో నిర్వహించారు. గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి, కేంద్ర పథకాల గురించి వివరించారు.ఇందులోభాగంగా పాఠశాలలు,మహిళ సంఘాలను కలుసుకొని, మోదీప్రవేశపెట్టిన కేంద్రపథకాలను వివరించారు.అలాగే కరపత్రాలను ఇంటి ఇంటికి పంచారు. కార్యక్రమములో మండల బీజేపీ అధ్యక్షులు సురేష్ నాయక్, జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి , బీజేపీ యువ నాయకులు నరేష్ గౌడ్, హన్మగౌడ్,రవి యాదవ్, రమణ తదితరులు పాల్గొన్నారు

నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ లో జిల్లాకు పథకాల పంట

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన మాస్టర్లు అద్భుత ప్రతిభ ప్రదర్శించారు. ఆయా వయోపరిమితుల విభాగాలలో గోల్డ్ మెడల్స్ సాధించారు. హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా 35 ఏళ్ల పై కేటగిరిలో ప్రాతినిధ్యం వహించిన దినేష్ వాగ్మారే లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించి శుభారంభం పలికారు. అదేవిధంగా 40 ఏళ్ల పై విభాగంలో ఉత్తం సింగ్ 400 మీటర్ల హర్డిల్స్ లో గోల్డ్ మెడల్ సాధించాడు. మహిళల విభాగంలో 35 ఏళ్ల పై విభాగంలో రత్నకుమారి లాంగ్ జంప్ లో సిల్వర్ మెడల్ సాధించగా 55 ఏళ్ల పై విభాగంలో ఇందిరా 300 మీటర్ల హర్డిల్స్ లో సిల్వర్ మెడల్, 40 ఏళ్ల పై విభాగంలో ప్రతిభ 400 మీటర్ల హార్డిల్స్ లో బ్రాంజ్ మెడల్, 35 ఏళ్ల పై విభాగంలో 400 మీటర్ల హర్డిల్స్ లో గంగమని బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా అతిథుల చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. జాతీయస్థాయిలో మెడల్స్ సాధించిన విజేతలను జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శీను నాయక్, బద్దం గోపిరెడ్డి, కె.వి. కిరణ్ కుమార్, నీతా రెడ్డి తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

డిఆర్డిఏ ఏపీడి సంజీవ్ కుమార్ ఆత్మహత్య

టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని డిఆర్డిఏ శాఖలో ఏపిడిగా పనిచేస్తున్న డాక్టర్ జే. సంజీవ్ కుమార్ ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన జిల్లా కేంద్రంలో అందరిలో ఆవేదన పుట్టించింది. శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఈ సంఘటన జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్ లో గల మారుతీ నగర్ లో ఆయన నివాస గృహంలోని ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఉదయం ఆఫీసుకు వెళ్లి కలెక్టరేట్ లోని డిఆర్డిఏ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ మధ్యాహ్నం ఇంటికి వచ్చి ఆత్మహత్యకు పాల్పడడంతో అంతటా కలకలం రేపింది. కొంత అనారోగ్యంగా ఉందని ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన సంజీవ్ కుమార్ తిరిగి ఆఫీసుకు రాకపోవడంతో సందేహాలు నెలకొన్నాయి.అయితే ఆ శాఖకు చెందిన డ్రైవర్.సంజీవ్ కుమార్ ఇంటికి వెళ్లి పరిశీలించగా ఆయన ఆత్మహత్య చేసుకున్న దృశ్యం వెలుగు చూసింది.నిజామాబాద్ జిల్లాలో ఆయన ఎం పీ డీ వో గా అందరికీ సుపరిచితుడు. ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా కలుపుగోలుగా ఉంటూ అందరితో చనువుగా ఉండటమే కాకుండా ఎవరిని నొప్పించని మృదుస్వభావి అని నలుగురినోటా ఆయన మాట వినిపిస్తోంది.ఇటీవల ప్రమోషన్ పొందిన తర్వాత సంజీవ్ కుమార్ డిఆర్డిఏ కార్యాలయంలో చేరి బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన అంతలోనే కానరాని లోకాలకు వెళ్లిన సంఘటన జీర్ణించుకోలేని వాతావరణాన్ని సంతరించుకుంది.సంజీవరావుకు భార్య, ఒక కుమారుడు ఉన్నట్లు తెలిసింది.అయితే ఈ ఆత్మహత్యకు గల కారణాలు ఉంది.దీనిపై నిజామాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 10-02-2024

వైకల్యంతో పాటు చదువులోనూ జయించాలి

విద్యాశాఖ డిసిఇబి సెక్రెటరీ సీతయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

చదువుకునేందుకు వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు వైకల్యాన్ని, చదువులోనూ రాణించాలని విద్యాశాఖ డిసిఇబి సెక్రెటరీ సీతయ్య సూచించారు. స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన చదువుకు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఆయన తెలిపారు. వికలాంగులకు వారి పరిస్థితులకు అనుగుణంగా ఇక్కడ విద్య అందుతుందని అన్నారు. ఇక్కడ చదువుకున్న ఎంతోమంది దివ్యాంగ విద్యార్థులు ఆయా శాఖలలో ఉద్యోగాలు చేస్తున్న సందర్భాన్ని ప్రస్తావిస్తూ అంతకు మించిన లక్ష్యాలను ఏర్పరచుకొని ముందుకు సాగాలన్నారు. దీనికోసం అంకితభావంతో చదువుకొని విజయలక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, ప్రిన్సిపల్ ఎస్.జ్యోతి, సిబ్బంది, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

డిఆర్డిఏ సెర్ప్ ఏపీడి గొట్టే శ్రీనివాస్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

గ్రామైక్య సంఘాలను బలోపేతం చేసి, మహిళలు అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలుచుటకు వివో ప్రతినిధులు కృషి చేయాలని డిఆర్డిఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గొట్టే శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సెర్ప్ కార్యాలయంలో వివో ప్రతినిధుల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిబ్బంది సలహాలు సూచనలు పాటిస్తూ వివో ఎలా సమన్వయ సహకారంతో పేదలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధిపరిచి, జీవనోపాదులను పెంపొందించాలని సూచించారు. లింగ వివక్షత లేకుండా జెండర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అందుకు కృషి చేయాలని కోరారు. రెండు రోజుల్లో లోకోస్ లో మెంబర్ ప్రొఫైల్ డాటా ఎంట్రీ ని పూర్తి చేయాలని అన్నారు. ప్రతినిధులు సిబ్బంది జెండర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో డిపిఎం భవాని, ఎపిఎంలు వీర్ల వేణు, అశోక్, ఎర్రవెల్లి వేణుగోపాలరావు, మండల సమైక్య అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, పల్లవి, సునీత, సీసీలు గోలి కొమరయ్య, రమేష్, సంపత్, స్వామి అన్ని గ్రామాల వివోల ప్రతినిధులు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పనితీరుతో లక్ష్యాన్ని చేరుకోవడం సులువు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఉద్యోగులందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం తోపాటు తమ పని తీరును మెరుగుపరచడం వలన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం సులువుతుందని మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ కన్వీనర్, ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్, కన్వీనర్ ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి లు తెలిపారు. సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలలో భాగంగా శుక్రవారం ఏరియాలోని ఆర్కేపి ఓసిపి మూడు బదిలీల్లో మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను, సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం, సింగరేణి అమలు చేస్తున్న సంక్షేమం, ఫైనాన్స్ తదితర విషయాలను కార్మికులకు విపులంగా వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, కంపెనీకి ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలు, సాధించాల్సిన పనులను సైతం చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులందరు కంపెనీ సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి ఆంజనేయులు, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు సత్తూరి రమేష్, ఆర్కేపి ఓసిపి ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, ఈ అండ్ ఎం ఏజిఎం నాగరాజు, ఎఫ్ అండ్ ఏ డిజిఎం ఆర్వీఎస్కే ప్రసాద్, ఐఈడి డిజిఎం పి రాజన్న, డివైపిఎం మైత్రేయ బంధు, ఓసిపి మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఓసిపి అధికారులు అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్కేపి ఓసిపి ని సందర్శించిన సింగరేణి డైరెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని ఆర్కేపి ఓసిపి ని శుక్రవారం సింగరేణి ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ లో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన రెడ్డి ఓపెన్ కాస్ట్ మ్యాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓసిపి లోని యంత్రాల పనితీరును మెరుగుపరిచి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఓసిపి ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, ఈ అండ్ ఎం ఏజిఎం నాగరాజు, గని మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, గని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశవ్యాప్త కార్మిక, కర్షకుల సమ్మెను ఫిబ్రవరి 16న సింగరేణిలో విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు వెంకటస్వామి, సీనియర్ నాయకుడు అలవాల సంజీవ్ లు కోరారు. ఏరియాలోని ఆర్కేపి ఓసిపిలో శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ, కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు బొగ్గు క్షేత్రాలను వేలం పాట వేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా సమ్మెలో పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సిఐటియు, ఏఐటీయూసి, ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్ సంఘాలతో పాటు రైతు సంఘాలు చేస్తున్న సమ్మెను జయప్రదం చేయాలన్నారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చాక, కోల్ ఇండియాలో నడుస్తున్న బొగ్గు గనులను సైతం వేలంపాటలో పెట్టి, ప్రభుత్వ రంగ సంస్థ అయినా కోలిండియాను నిర్వీర్యం చేయడమే కాక, సింగరేణి ఎక్స్పోరేషన్ పేర ఖర్చు చేసిన నాలుగు బొగ్గు క్షేత్రాలను సైతం వేలం పాటలో పెట్టి, బడా కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు అప్పగించే విధంగా వేలంపాట్ల చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. దానితోపాటే చెల్లింపులో తేడాలు, కాంట్రాక్టు కార్మికులకు పై పవర్ కమిటీ వేతనాలు, అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు లేకుండా చేస్తున్న విధానాలతో పాటు పని గంటలు పెంచే విధంగా కార్మిక చట్టాలను కుదించి, సమ్మె చేసే హక్కును సైతం కాల రాసే విధంగా చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలను దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలలో తోపాటు ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం వ్యతిరేకిస్తూ, చేస్తున్న సమ్మెకు రైతు సంఘాలు సైతం మద్దతు తెలుపుతున్నాయన్నారు. సింగరేణిలో సైతం పెండింగ్ సమస్యలైన అలవెన్స్ లపై ఐటి మాఫీ, సొంతింటి పథకం వంటి సమస్యలపై కార్మికులందరూ కలిసి వచ్చి, దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.

ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం కావడం హర్షనీయం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి, మంచిర్యాల గర్మిళ్ల లయన్స్ క్లబ్ లు సంయుక్తంగా గురువారం జిల్లాలోని చెన్నూరు పట్టణం అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం కావడం పట్ల గర్మిళ్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మోదుంపూరి వెంకటేశ్వర్ శుక్రవారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెన్నూరు పరిసర ప్రాంత ప్రజలు సుమారు 300 మంది ఈ వైద్య శిబిరానికి తరలివచ్చి, వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారని, వీరిలో 140 మంది కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించినట్లు రేకుర్తి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు ప్రభాకర్, డాక్టర్ అభిషేక్, డాక్టర్ భాస్కర్ రెడ్డి లు తెలిపారన్నారు. వీరందరికి ఉచిత భోజన వసతి, రానుపోను ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ, ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. వీరితో పాటు వరి వెంట వచ్చే ఒక సహాయకునికి సైతం ఉచిత బస్సు ప్రయాణం, భోజన వసతి కల్పిస్తామన్నారు. రేకుర్తి కంటి ఆసుపత్రి నిబంధనల ప్రకారం మొదటి విడతగా 30 మందిని రేకుర్తి కి తరలిస్తామని, మిగతా వారిని విడుతల వారీగా రేకుర్తి కి పంపించి, ఆపరేషన్ నిర్వహిస్తామని వివరించారు. ఈవైద్య శిబిరం విజయవంతం కావడంలో అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు రామయ్య, సభ్యులు పద్మనాభ చారి, జాడి తిరుపతి, మోహన్, స్థానిక ఆర్ఎంపి వైద్యులు సిరంగి సంపత్, మహేష్, ఆశ సిబ్బంది, సత్యసాయి సేవ సమితి బృందం సహకారం మరువలేదని, వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇకముందు సైతం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్ పర్సన్ రామచందర్, గర్మిళ్ల లయన్స్ క్లబ్ సభ్యులు సుధాకర్, మల్లికార్జున్, బాలాజీ, వేముల ప్రవీణ్, స్థానిక సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో స్వర్గీయ ఏఆర్ డిఎస్పి పిఎస్ శశిధర్ స్మారకార్థం రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభమైంది. శుక్రవారం సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, శశిధర్ సతీమణి పిఎస్ మమత, పట్టణ ఎస్సై పి చంద్రకుమార్ లు ముఖ్యఅతిథులుగా హాజరై, టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా శశిధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

గంజాయి భారీ నుండి మన పిల్లలను కాపాడుకుందాం

డ్రగ్స్ గంజాయి నిర్మూలన మనందరి బాధ్యత : ఎస్సై ఏడుకొండలు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి నియోజకవర్గంలో యువత మాదకద్రవ్యాలు అయినా గంజాయి డ్రగ్స్ కు బానిసలు కావద్దని తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు అన్నారు. తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రావుల పల్లి గ్రామంలో ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు సీఐ బ్రహ్మ మురారి పర్యవేక్షణలో ఎస్సై ఏడుకొండలు యువతకు మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడూ వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారిని కాపాడ వచ్చన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంలో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించబడుతోందన్నారు. ఇలాంటి సామాజిక సమస్యను రూపుమాపడంతో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని సూచించారు. ఇందులో భాగంగా ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా ఎవరిలోనైనా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా. ఉంచబడతాయని, కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుప నిచ్చారు. యువత గంజాయి, మత్తుపదార్థాల బారిన పడకుండా వారి భవిష్యత్తు దృష్యా మత్తు పదా ర్థాల సరఫరా, ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి వారి మీద పిడి యాక్ట్ పెట్టడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

చెన్నూరు ప్రబారిగా వెంకటరమణ నియమకం హర్షణీయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

గోదావరిఖని పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ(బిజెపి) సీనియర్ నాయకుడు క్యాతం వెంకటరమణ ను చెన్నూరు నియోజకవర్గ ప్రబారిగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నియమించడం హర్షనీయమని పట్టణ బిజెపి నాయకులు తెలిపారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన పల్లెకు పోదాం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకటరమణను పట్టణ బిజెపి నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గంలోని వేలాల, చెన్నూరు లతో పాటు మంచిర్యాల, ముల్కల, లక్షెటిపేట్ లో గోదావరి హారతి, హిందూ డిజిటల్ లాంటి కార్యక్రమాల ద్వారా పెద్దపెల్లి పార్లమెంటు పరిధిలో పార్టీ అభివృద్ధికి కృషిచేసిన అనుభవం వెంకటరమణకు ఉందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళేందుకు అనుగుణంగా పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి అభ్యర్థిగా మెండుగా అవకాశాలున్న నేపథ్యంలో వెంకటరమణను పెద్దపెల్లి పార్లమెంట్ పరిధిలోని చెన్నూరు నియోజకవర్గం ప్రబారిగా పార్టీ రాష్ట్ర నాయకత్వం నియమించిందన్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ, తనకు పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, నాయకులు అభిలాష్, రాంటెంకి దుర్గారాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పల్లెకు పోదాం కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బిజెపి పార్టీ ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న పల్లెకు పోదాం కార్యక్రమం పట్టణ పరిధిలో కొనసాగుతుంది. శుక్రవారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి 8,9 వార్డులలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, కార్యక్రమ కో ఆర్డినేటర్ మల్లోజుల అభిలాష్ ల ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు నియోజకవర్గ ప్రభారీ క్యాతం వెంకటరమణ, నియోజకవర్గ కన్వీనర్ అక్కల రమేష్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈకార్యక్రమం ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డివి దీక్షితులు, నాయకులు పోతునూరి రాజేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 10-02-2024

నవీపేట్‌లో కిడ్నాప్ కలకలం..

పట్టుకొని చితకబాదిన స్థానికులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండల కేంద్రంలో శుక్రవారం కొనసాగే వారాంతపు సంతలో బాలిక కిడ్నాప్ వ్యవహారం కలకలం రేపింది.బాధితుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఒక బాలిక తన తల్లితో కలిసి వారాంతపు సంతకు వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తి చేతులు తగలడంతో మూర్ఛ పోయింది. దీంతో మార్కెట్ ప్రక్కనే ఉన్న తమ షాప్ కు వెళ్లి తన తండ్రిని చెప్పగా మార్కెట్ లో ఉన్న నిందితులను గుర్తించి కిడ్నాపర్లు అని భావించి చితకబాది పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో స్థానికుల్లో భయాందోళన నెలకొంది. అయితే మార్కెట్ లో కిడ్నాపర్లు అని భావించిన ముగ్గురు యువకులు మండలంలోని మహంతం ఇటుక బట్టిలో పని చేయడానికి ఆదిలాబాద్ నుండి వచ్చిన కూలీలని నవీపేట్ ఎస్సై యాదగిరి గౌడ్ తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని నిందితులను పట్టుకొని పోలీసులు విచారించగా శుక్రవారం నాడు పనికి సెలవు కావడంతో మార్కెట్లో మద్యం సేవించి తమలో తామే గొడవ పడే సమయంలో బాలికకు చేయి తగిలిందని వారు తెలిపారన్నారు. ఇదిలావుండగా ఇటుక బట్టి యజమానిని పిలిచి విచారిస్తున్నామని ఎస్సై యాదగిరి గౌడ్ తెలిపారు.

మార్చ్ 1నుండి పదవ తరగతి ఫ్రీ ఫైనల్ ఎగ్జామ్స్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణ 10వ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది.తాజా షెడ్యూల్ ప్రకారం... మార్చ్ 1నుంచి 11వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగనున్నాయి.ఈపరీక్షలు మధ్యాహ్నం 1.45 నుంచి 4.45 వరకు జరుగనున్నాయి.ఈ నెల 28నుండి ఇంటర్మీడియట్ పరీక్షల జరగనున్న నేపథ్యంలో 10వ తరగతి ఫ్రీ ఫైనల్ ఎగ్జామ్స్మధ్యాహ్నం సమయంలో నిర్వహించనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. మార్చ్1 - ఫస్ట్ లాంగ్వేజ్, మార్చ్2 - సెకండ్ లాంగ్వేజ్, మార్చ్4 - ఇంగ్లిష్, మార్చ్5 - మ్యాథ్స్, మార్చ్6 - ఫిజికల్ సైన్స్, మార్చ్7 - బయోలాజికల్ సైన్స్, మార్చ్ 11- సోషల్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

చైన్ స్నాచింగ్ ..

మహిళ మేడలోంచి బంగారు గొలుసు అపహరణ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలం పరిధిలోని ఆర్‌టీసి కాలనిలో శుక్రవారం సాయంత్రం చైన్ స్నాచింగ్ జరిగింది. అందరు చూస్తుండ గానే ప్రమీల అనే మహిళ మేడలోంచి 4 తులాల బంగారు గొలుసు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లిన ఘటన వెలుగు చూసింది. సదరు మహిళ శ్రావ్యగార్డెన్ లో జరిగిన వివాహ వేడుకు వెళ్లి, తిరిగి వచ్చే క్రమంలో ఘటన చోటు చేసుకుంది. బాధితురాలు,స్థానికుల కథనం ప్రకారం, ఇద్దరు దుండగులు నంబర్ ప్లేట్ లేని పల్సర్ బైక్ పై హెల్మెట్ ధరించి ఎదురుగావచ్చి చోరీ కి పాల్పడట్లు తెలిసింది. సుమారు 4 తులాల గొలుసు మేడలో నుండి గుంజుకొని ఎత్తుకెళ్లారు. చుట్టు పక్కన వాళ్లు వచ్చేసరికి పరారి అయ్యారు. స్థానికులు ఒకసారిగా భయందోళలనకు గురియ్యారు. వెంటనే మాక్లూర్ పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించామని వారు తెలిపారు.

పిల్లలపట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

సామాజిక కార్యకర్త రాజారపు రాజ్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

తల్లిదండ్రులు మీ పిల్లలను ఒంటరిగా ఇంట్లో వదిలి బయటకు వెళ్తున్నారా...? మీ పిల్లలను పాఠశాల పంపించి అంత క్షేమమేనని అనుకుంటున్నారా...? అయితే మీరు కచ్చితంగా అలెర్ట్ గా ఉండాల్సిందే, ఇటీవల పాఠశాల విద్యార్థులు గుర్తుతెలియని వ్యక్తులచే కిడ్నాప్ కు గురవుతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయని, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ప్రైమరీ, హై స్కూల్ పాఠశాల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని ఐనవోలు మండలానికి చెందిన సామాజిక కార్యకర్త రాజారపు రాజ్కుమార్ శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల కిడ్నాప్ ల కథనాలతో తల్లిదండ్రులు వణికిపోతున్నారని, ఏం చేయాలో తెలియక తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని, అపరిచిత వ్యక్తులను పాఠశాల పరిసరాల్లోకి ఎవరూ అనుమతించవద్దని, ఇంటర్వెల్, లంచ్ బ్రేక్ లో పిల్లలను బయటికి పంపవద్దని, పిల్లల పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అలర్ట్ గా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల ప్రాంతంలో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని, తల్లిదండ్రులు పిల్లలకు అవేర్నెస్ కల్పించాలని కోరారు.

పట్టపగలే ఇంట్లో చోరీ

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

శుక్రవారం మండల కేంద్రం లోని పాత బస్ స్టాండ్ సెంటర్ వద్ద పట్టపగలే ఇంట్లో చోరీ జరిగినటీలు బాధితులు బొడ్డు సోమయ్య-నాగమ్మలు తెలిపిన వివరాల ప్రకారం వ్యవసా య పనిలో నిమిత్తం కూలి పనికి వెళ్ళగా మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో కి చొరబడి బంగారం అర తులం దిద్దులు 24 తులాల వెండి పట్టీలను తీసుకెళ్లారు. సాయంత్రం 4 గంటలకు పనులు ముగించుకొని ఇంటికి వచ్చి చూసే సమయం లో ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో బీరువాలో ఉన్నా బంగారం వెండి అపహరించారని కుటుంబ సభ్యులు చోరీకి గురైనట్లు గుర్తించారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డేగల వెంకటేశ్వర్లు తెలిపారు.

పెబ్బేరు మండలంలో జోరుగా అక్రమ ఇసుక దందా...

ఇసుక డంపును (624ట్రిప్పుల) సీజ్ చేసిన తహసిల్దార్ లక్ష్మి

టైమ్స్ఆఫ్ వార్త- పెబ్బేరు ప్రతినిధి:

ఇసుక మాఫియా ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయి. కేసులను సైతం లెక్కచేయకుండా ఇసుకాసురులు దూకుడు కొనసాగిస్తున్నారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కృష్ణానది పరివాహక ప్రాంతమైన రామాపురం, రంగాపురం, శాగాపురం, కొత్తూరు గ్రామాలలో ఇసుక మాఫియా రెచ్చిపోతుంది. ఎకరాలకు ఎకరాలు సైతం నది పరివాహక ప్రాంతాలు అక్రమ ఇసుక డంపులతో నింపేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక బుకింగ్ చేశారన్న సాకుతో ఓటిపి నకిలీ మెసేజ్లతో అధికారుల కళ్ళు గప్పి, ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తారు. అధికారులు ఎన్ని కేసులు పెట్టినా లెక్కచేయకుండా వృత్తిని సాగిస్తున్నారు. గురువారం శాగాపూర్, కొత్తూరు గ్రామస్తుల ఫిర్యాదుతో గ్రామంలో పెద్ద ఎత్తున అక్రమ ఇసుక డంపులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తాజాగా శుక్రవారం రామాపురం గ్రామంలో 624 ట్రిప్పుల ఇసుకను తహసిల్దారు లక్ష్మి ఆధ్వర్యంలో సీజ్ చేశారు. ఇస్కాసురుల ఆగడాలను అరికట్టాలని గ్రామస్తులు సైతం ముందుకొచ్చి ఫిర్యాదు చేయడం గమనార్హం. ఇకనైనా ఇసుక మాఫియాపై గట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకీ భారతరత్న పురస్కారం

ప్రధాని మోడీకీ కృతజ్ఞతలు తెలిపిన-పి.వి.సేవా సమితి అధ్యక్షులు పిడిశెట్టి రాజు

టైమ్స్ఆఫ్ వార్త-బ్యూరో ప్రతినిధి:

భారతదేశ నూతన ఆర్థిక సంస్కరణల పితామాహుడు, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకీ భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారత రత్న వరించడం పట్ల ప్రముఖ సామాజిక కార్యకర్త, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పిడిశెట్టి రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ మేధావులు, తెలుగు తొలి ప్రధాని పివి నరసింహారావుకీ భారతరత్నతో సత్కరిస్తున్నందుకు సంతోషిస్తున్నాము. విశిష్ట పండితుడు, రాజనీతిజ్ఞుడిగా నరసింహారావు భారతదేశానికి వివిధ హోదాలలో విస్తృతంగా సేవలందించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, అనేక సంవత్సరాల పాటు పార్లమెంటు, శాసనసభ సభ్యునిగా చేసిన కృషి మరువలేనిదని అన్నారు. భారతదేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలో అతని దూరదృష్టి గల నాయకత్వం కీలకపాత్ర పోషించింది. దేశశ్రేయస్సు, అభివృద్ధికి బలమైన పునాది వేసింది. ప్రధానమంత్రిగా నరసింహారావు పదవీకాలం భారతదేశాన్ని ప్రపంచ మార్కెట్లకు పరిచయం చేసిన కాలంగా, ఆ ఘనత చరిత్రలో నిలచిపోతుందన్నారు. ఆయన చేపట్టిన చర్యలతో, సంస్కరణలతో దేశ ఆర్థిక అభివృద్ధి కొత్త శకాన్ని పూరించింది. భారతదేశ విదేశాంగ విధానం, భాష, విద్యారంగాలకు ఆయన అందించిన సహకారంతో భారతదేశాన్ని క్లిష్టమైన పరివర్తనల ద్వారా నడిపించడమే కాకుండా దాని సాంస్కృతిక మేధో వారసత్వాన్ని సుసంపన్నం చేసిన గొప్ప నాయకుడిగా, అతడు బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తిని పొందారన్నారు.ఆ మహానుభావుడితో పాటు, మాజీ ప్రధాని చరణ్ సింగ్, హరిత విప్లవ పితామాహుడు ఏంఏస్

స్వామినాథ్ లకు భారతరత్న ప్రకటన పట్ల భారత కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలను తెలుపుతున్నానని రాజు పేర్కొన్నారు.

బస్తి చలో కార్యక్రమం

ముచ్చట గా మూడోసారి అధికారం చేపట్టబోతున్న బీజేపీ

కాంగ్రెస్‌కు, బిఆర్ఎస్ ఓటు వేసి ఓటును వృధా చేసుకోవద్దు

శేరిలింగంపల్లి బీజేపీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్

టైమ్స్ అఫ్ వార్త - శేరిలింగంపల్లి

శుక్రవారం రోజు బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మియాపూర్ డివిజన్ న్యూ కాలనీ లోని 329, 330,331,332,334 బూత్ లలో నిర్వహించిన బస్తి చలో కార్యక్రమంలో బిజెపి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి బీజేపీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భం గా మాట్లాడుతూ, ముచ్చట గా మూడోసారి బీజేపీ అధికారం చేపట్టబోతోందని జోస్యం చెప్పారు ,కాంగ్రెస్ కు ఓటు వేసిన , బి.ఆర్.ఎస్ కు ఓటు వేసిన మన ఓటు వృధా అవుతుందని హితవు పలికారు , దేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోవాలంటే రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు,ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటేస్టేట్ కార్పొరేటర్ ఏల్లేష్, డివిజన్ అధ్యక్షులు మాణిక్ రావు ,ఆకుల మహేష్ , ఆకుల లక్ష్మణ్, విజయేందర్, గణేష్ ముదిరాజ్, రామకృష్ణ రెడ్డి, శివారెడ్డి, పవన్ యాదవ్ , ఆంజనేయులు , సురేష్ , ప్రభాకర్, రమేష్ ,రవీందర్ నాయక్ , మంజుల, నాగేశ్వర రావు, శ్రీను , భాష శివా ,జనార్ధన్ రెడ్డి ,డేవిడ్ , బాలకృష్ణ ,ప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి కీర్తి ప్రతిష్టలకు గుర్తింపు

(మొదటిపేజీ తరువాయి)

పీవీకి భారత రత్న దక్కడం పట్ల డీప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. కుప్పకూలబోతున్న భారత్ ఆర్థిక వ్యవస్థను తన ఆర్థిక సంస్కరణలు, ప్రపంచీకరణ ద్వారా ప్రపంచంలోనే ఆర్థికంగా బలమైన దేశంగా భారత్ ను రూపొందించడంలో స్వర్గీయ పీవీ నరసింహారావు తన చివరి శ్వాస వరకు శ్రమించారని కొనియాడారు. ఆయన చేసిన ఆర్థిక సంస్కరల పునాదుల ఫలితంగానే ఇవాళ భారత్ దేశం ప్రపంచంలోనే ఆర్థికంగా నాలుగవ బలమైన దేశంగా రూపుదిద్దుకుందన్నారు.గొప్ప రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు తెలంగాణ రాష్ట్రానికి చెందిన పీవీకి భారత రత్న దక్కడం .. కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. మా పోరాటాన్ని సుదీర్ఘక కాలం తర్వాత గుర్తించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు అని భట్టి అన్నారు.

శివబాలకృష్ణ అక్రమాల్లో సంచలన విషయాలు

(మొదటిపేజీ తరువాయి)

మంకల్ వద్ద వర్టెక్స్ భూములకు సంబంధించిన వ్యవహరంలో యజమానులకు అరవింద్ కుమార్, బాలకృష్ణ ఫేవర్ చేశారు. ఫలితంగా వర్టెక్స్ హోమ్స్‌లో బహుమానంగా అరవింద్ కుమార్ పేరిట ఒక ఎ÷-లాట్‌ను రిజిష్టర్ చేశారు. కాగా అక్రమాస్తుల కేసులో హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణను ఏసీబీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. శివబాలకృష్ణ అక్రమార్జనతో ఇరు రాష్ట్రాల్లో 214 ఎకరాల వ్యవసాయ భూములు, 29 ఓపెన్ ప్లాట్లు, ఏడు ఎ÷-లాట్లు, ఓ ఖరీదైన విల్లాను సంపాదించినట్లు తెలిపాయి. వీటి విలువ రూ.500 కోట్లుగా ఉంటుందని నిగ్గుతేల్చాయి. బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం ఈ ఆస్తుల విలువ రూ.వెయ్యి కోట్లకు పైనే ఉంటుందని అంచనా. శివబాలకృష్ణ ఈ ఆస్తులను తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల పేరిట కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్ట్ చేయగా....కళ్లు చెదిరే రీతిలో ఆస్తులు భయపడ్డాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఆయన ఆస్తుల విలువ రూ.13 కోట్లు కాగా...బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ సుమారు రూ.250 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ కేసులో ఈడీ రంగంలోకి దిగింది. అతనిపై నమోదైన ఎఫ్ఐఆర్‌తో పాటు, స్వాధీనం చేసుకున్న ఆస్తుల పత్రాలు ఇవ్వాలని ఏసీబీని కోరారు. ఏసీబీ 8 రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించగా.. అతడి దందాలు మరిన్ని బహిర్గతమయ్యాయి. ఈ క్రమంలోనే ఈడీ రంగంలోకి దిగింది. ఈడీతోపాటు ఐటీ అధికారులు రంగంలోకి దిగనున్నారు. పెద్దమొత్తంలో నగదు చేతులుమారడంతో మనీలాండరింగ్ కోణంలో శివబాలకృష్ణను విచారించే అవకాశం ఉంది. అటు బినామీ ఆస్తులపై ఐటీ అధికారులు విచారణ చేపట్టారు. శివబాలకృష్ణ బంధువుల పేరిట 214 ఎకరరాల వ్యవసాయ భూములు కొనుగోలు చేశారు. జనగామ జిల్లాలో 102, యాదాద్రి భువనగిరి జిల్లాలో 66, నాగర్‌కర్నూల్ జిల్లాలో 38, సిద్దిపేటలో 7 ఎకరాలు అధికారులు గుర్తించారు. శివబాలకృష్ణ తెలంగాణ(÷ఙ్గ÷జీనిణజీనిజీ) తోపాటు ఏపీలోనూ ఆస్తులు కొనుగోలు చేశారు. తెలంగాణలో 29, విశాఖ, విజయనగరంలో ఓపెన్ ఎ÷-లాట్లతో పాటు కోట్ల విలువైన విల్లాలు శివబాలకృష్ణ కొన్నారు. శివబాలకృష్ణతోపాటు ఆయనకు సహకరించిన ఇతర శాఖల్లోని అధికారుల పాత్రపైనా సమగ్ర దర్యాప్తు చేయనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ చంచల్‌గూడ జైలులోఉన్న శివబాలకృష్ణను మరింత లోతుగా విచారించేందుకు ఏసీబీ అధికారులు మరోసారి కస్టడీకి కోరే అవకాశం ఉంది. ఇంతలోనే ఈడీ రంగంలోకి దిగడంతో....శివబాలకృష్ణ చుట్టూ ఉచ్చు మరింత బిగుసుకుంటున్నట్లు ఉంది.

కెఆర్ఎంబికి ప్రాజెక్టుల అప్పగింత

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఇలా జరిగితే శ్రీశైలంలో బురద కూడా ఉండదని అన్నారు. నిండు కుండలా ఉన్న నీళ్లకు జగన్ మోహన్ రెడ్డి బొక్క పెట్టాలని చూస్తున్నారని చెప్పారు. ఏపీ మంత్రి రోజా పెట్టిన రాగి సంకటి తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అన్నారని రేవంత్ రెడ్డి తెలిపారు. కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి కొట్టాడి ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును నల్లగొండ జిల్లాకు తెస్తే ఆ ప్రాజెక్టును గత ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. 2014 వరకు 30 కిలోమీటర్ల మేర తొవ్విన టన్నల్ ను పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒకటిన్నర కిలోమీటర్ తొవ్వారని అన్నారు. కల్వకుర్తి, కోయిల్ సాగర్ భీమాసాగర్ పూర్తి చేయలేదని చెప్పారు. కృష్ణా నీటిలో 811 టీఎంసీల్లో 512 టీఎంసీలను ఏపీ వాడుకోవచ్చిన అధికారికంగా అప్పటి సీఎం కేసీఆర్ సంతకం పెట్టారని చెప్పారు. తెలంగాణ హక్కుల పై మరణ శాసనం రాశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాలపై మరణశాసనం రాసిందే బీఆర్ఎస్ పాలకులని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 811 టీఎంసీల కృష్ణా జలాల్లో 299 సరిపోతాయని సంతకం పెట్టిందే బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ఇదే విషయాన్ని నామా నాగేశ్వర రావు చెప్పారు..నిజంగా ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ధర్నా చేయాలన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించిందే బీఆర్ఎస్ సర్కార్ అని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతి బయటపడటంతో కెఇఆర్ఎంబికి అప్పగించా రంటూ తమ ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నిస్తు న్నారని రేవంత్ రెడ్డి అన్నారు. ఏపీ మంత్రి రోజా ఇంట్లో రాయలసీమను రతనాల సీమ చేస్తామని బీఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 10-02-2024

పంతంగి గ్రామాభివృద్ధి చేసిన ఘనత బాలరాజుదే

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ స్థాయి నుండి ఎదిగిన బాలరాజు సేవలు హర్షణీయం

బోయ లింగస్వామి, ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

గ్రామ స్వరాజ్యంతోనే దేశాభివృద్ధి గ్రామాభివృద్ధి అని బాపూజీ కన్న కలలను సార్థకం చేసిన ఘనత పంతంగి గ్రామ సర్పంచ్ బాలరాజు సత్యంకు దక్కుతుందని ఏం ఆర్ పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ కొనియాడారు. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ సర్పంచ్‌గా గత సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకొని పదవీ విరమణ పొందిన సందర్భంగా ఎంఆర్ పిఎస్ మండల కమిటీ ఆయనను ఘనంగా శాలువాలు కప్పి పూలమాలలతో సన్మానించింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఆర్ పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ గతంలో ఉద్యమాలే ఉపిరిగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన విద్యార్థి జేఏసీ ఉద్యమంలో చురుకుగా పాల్గొని అనేక పోరాటాలు చేసినా వ్యక్తి బాలరాజు సత్యం అని ఆయన కొనియాడారు. పంతంగి గ్రామానికి చెందిన ఓ దళిత బహూజన బిడ్డగా, వార్డ్ మెంబర్ స్థాయినుంచి. ఎంపీటీసీగా అనంతరం పంతంగి గ్రామ సర్పంచ్ గా గ్రామ ప్రజలచే ఏన్నుకో బడిన ఆయన గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన బాలరాజు సేవలు చిరస్మనీయమైనవని ఆయన కొనియాడారు. భవిష్యత్‌లో బాలరాజు సత్యం మరిన్ని పదవులు అలంకరించి చౌటుప్పల్ మండల ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కూమార్, ప్రధాన కార్యదర్శి బోదుల లింగస్వామి, ఎంఆర్ పిఎస్ సీనియర్ నాయకులు బర్రే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో గ్రూప్-1 నోటిఫికేషన్

మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల దేవాలయాల ఆదాయం పెరిగిందని వెల్లడించారు. సింగరేణి కార్మికుల బాబోగులు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టిం చుకోలేదన్నారు. త్వరలో గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. వయోపరిమితిని 46 ఏళ్లు పెంచుతున్న తెలిపారు. 15 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని అసంబ్లీలో ప్రకటించారు. తెలంగాణ తల్లి అంటే ధీశాలి.. పోరాట శక్తిగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లిని చూస్తే అమ్మ, అక్క, చెల్లి గుర్తుకు రావాలన్నారు.తెలంగాణ ఆడబిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదన్నారు. తెలంగాణ తల్లి శ్రమజీవికి ప్రతీకగా ఉండాలని స్పష్టంచేశారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాజరిక ఆనవాళ్లు ఉన్నాయని.. ప్రజాస్వామ్య పాల నలో రాజరికం ఉండకూడదని భావిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.అసెంబ్లీలో మాట్లాడుతున్న సీఎం.. తెలంగాణ ఉద్యమ సమయంలో అందరూ టీజీ అని రాసుకునేవాళ్లమని గుర్తుచేశారు. కేంద్రం కూడా నోటిఫికేషన్ లో టీజీ అని పేర్కొందన్నారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా గత ప్రభుత్వం వాళ్ల పార్టీ పేరు స్ఫరించేలా టీఎస్ అని పెట్టిందని ఆరోపించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా తాము టీజీగా మార్చామన్నారు. జయజయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్రీ య గీతంగా ప్రకటిం చామ న్నారు. ఆనాటి పాలకులు కుట్ర పూరితంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని నిషేధించినంత పనిచేశారన్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించాలని బీఆర్ఎస్ ప్రజలు మరో అవకాశం ఇచ్చారని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష నాయకుని కుర్చీ ఖాళీగా ఉండటం మంచిదికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీస్తే బాగుండని బీఆర్ఎస్ కోరుకుంటోందని మండిపడ్డారు. విపక్ష సభ్యులు నిర్మాణాత్మక సూచనలు చేయాలని కానీ ఆవిధంగా జరగడంలేదన్నారు.

కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించాలి

బీఎస్పీ అధినేత మాయావతి డిమాండ్

ఉత్తరప్రదేశ్,ఫిబ్రవరి9 : ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కాన్షీరామ్‌కు భారతరత్న ప్రకటించాలని బీఎస్పీ అధినేత మాయావతి డిమాండ్ చేశారు. ఇటీవల బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు కేంద్రం భారతరత్న ప్రకటించింది. అనంతరం బీజేపీ అగ్రనేత, కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి కూడా ప్రకటించింది. ఇక తాజాగా శుక్ర వారం మరో ముగ్గురికి కూడా కేంద్రం భార త రత్న ప్రకటించింది. మాజీ ప్రధా నులు పీవీ.నరసింహారావు, చరణ్ సింగ్, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ను అత్యున్నత పౌర పురస్కారంతో కేంద్రం గౌరవించింది. ఈ నేపథ్యంలో దళిత నేత అయిన కాన్షీరామ్‌కు కూడా భారతరత్న ప్రక టించాలని మాయావతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్'లో ట్వీట్ చేస్తూ కేం ద్రాన్ని కోరారు. నిర్లక్ష్యానికి గురైన దళితుల ప్రయోజనాల కోసం కాన్షీరామ్ చేసిన పోరా టంతక్కువేమీకాదని..ఆయనను కూడా భార తరత్నతో సత్కరించాలని మాయావతి విజ్ఞప్తి చేశారు. ఎల్‌కే అద్వానీ, మాజీ ప్రధా నులు పీవీ నరసింహారావు, చరణ్ సింగ్, ఎంఎస్ స్వామినాథన్‌లకు భారతరత్న ప్రదా నం చేసే సమయంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దళిత నేతలను నిర్లక్ష్యం చేసిందని మాయావతి ఆరోపించారు. కేంద్రం ప్రకటిం చిన భారతరత్నాలను స్వాగతిస్తున్న ట్లు ఆమె తెలిపారు. కానీ దళితులను తృణీక రించడం సరైంది కాదని హితవు పలికారు. దళితులపై కూడాకేంద్రం దృష్టి పెట్టాలని ఆమె కోరారు.

ఎంపీలు ప్రధాని మోడీతో కలిసి లంచ్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి9 : పార్లమెంట్ క్యాం టీన్‌లో ఎంపీలతో కలిసి ప్రధాని నరేంద్ర మోడీ లంచ్ చేశారు. సడెన్‌గా ప్రధాని తమ తో లంచ్ చేయడంతో సదరు ఎంపీలు షాక య్యారు. శుక్రవారం తన తోటి పార్లమెంట్ సభ్యులతో కలిసి ప్రధాని భోజనం చేశారు. పలు పార్టీలకు చెందిన మొత్తం 8 మంది ఎంపీలను ప్రధాని లంచ్‌కి ఆహ్వానించారు. పార్లమెంట్ క్యాంటీన్‌లో తనతో కలిసి భోజనానికి రావాల్సిందిగా ప్రధాని వారిని అడిగారు. "మిమ్మల్ని నేను అస్సలు శిక్షించను, నాతో రండి" అని ఎంపీలతో ప్రధాని చమత్కరించినట్లు సమాచారం. శాఖాహార భోజనంలో రైస్, దాల్, ఖిచ్డీ, టిల్ కా లడ్డూ వంటివి ఉన్నాయి. ప్రధానితో లంచ్ చేసిన వారిలో టీడీపీ నుంచి రామ్మోహన్ నాయుడు, బీఎస్పీ నుంచి రితేష్ పాండే, బీజేపీ పార్టీ నుంచి లడఖ్ ఎంపీ జమ్యాంగ్ నమ్గ్యాల్, హీనా గవిత్ కేంద్ర మంత్రి ఎల్ మురుగన్, బీజేడీ నుంచి సస్మిత్ పాత్ర ఉన్నారు. 45 నిమిషాల పాటు ప్రధాని మోడీ ఎంపీలతో ముచ్చటించారు. ప్రధాని జీవనశైలి, షెడ్యూల్ గురించి ఎంపీలు అడిగారు. ఇది పూర్తిగా అసాధారణమని, ఎంపీల క్యాంటీలో ప్రధానిని కలవడం మం చి విషయమని లంచ్‌లో పాల్గొన్న ఒక ఎంపీ చెప్పారు. లంచ్ భేటీలో నవాజ్ షరీఫ్‌ని కలిసేందుకు పాకిస్తాన్ వెల్లడం, విదేశీ పర్యటనలు, స్టాచ్యు ఆఫ్ యూనిటీ మొదలైన వాటి గురించి ప్రధాని మాట్లాడారు. అబు దాబిలో నిర్మితమవుతున్న అతిపెద్ద హిందూ ఆలయం గురించి ఎంపీలకు వివరించారు. సమాచారం ప్రకారం.. ప్రధానితో లంచ్ గురించి ఎంపీలకు మధ్యాహ్నం సమాచారం వచ్చినట్లు తెలిసింది.

నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో జిల్లాకు పథకాల పంట

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన మాస్టర్లు అద్భుత ప్రతిభ ప్రదర్శించారు. ఆయా వయోపరిమితుల విభాగాలలో గోల్డ్ మెడల్స్ సాధించారు. హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా 35 ఏళ్ల పై కేటగిరిలో ప్రాతినిధ్యం వహించిన దినేష్ వాగ్మారే లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించి శుభారంభం పలికారు. అదేవిధంగా 40 ఏళ్ల పై విభాగంలో ఉత్తం సింగ్ 400 మీటర్ల హర్డిల్స్ లో గోల్డ్ మెడల్ సాధించాడు. మహిళల విభాగంలో 35 ఏళ్ల పై విభాగంలో రత్నకుమారి లాంగ్ జంప్ లో సిల్వర్ మెడల్ సాధించగా 55 ఏళ్ల పై విభాగంలో ఇందిరా 300 మీటర్ల హర్డిల్స్ లో సిల్వర్ మెడల్, 40 ఏళ్ల పై విభాగంలో ప్రతిభ 400 మీటర్ల హార్డిల్స్ లో బ్రాంజ్ మెడల్, 35 ఏళ్ల పై విభాగంలో 400 మీటర్ల హర్డిల్స్ లో గంగమని బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా అతిథుల చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. జాతీయస్థాయిలో మెడల్స్ సాధించిన విజేతలను జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శీను నాయక్, బద్దం గోపిరెడ్డి, కె.వి. కిరణ్ కుమార్, నీతా రెడ్డి తదితరులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

రవాణా శాఖ ఉద్యోగస్తుల సమస్యల సాధన కోసం కృషి చేస్తా

- **జీవో ఎంఎస్ 317 ద్వారా నష్టపోయిన ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరిస్తా**
- **ప్రతి కార్యాలయంలో లబ్ధిదారుల కోసం హెల్ప్ లైన్ డెస్క్‌ను ఏర్పాటు చేస్తా : కె సుదర్శన్**
- **ట్రాన్స్ పోర్ట్ శాఖ యాదాద్రి ఐదవ జోన్ అధ్యక్షులు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ శాఖ యాదాద్రి జోన్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది గత దశాబ్ద కాలంగా శాఖా పరంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరీక్షరించేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ యాదాద్రి ఐదవ జోన్ అధ్యక్షులు కే సుదర్శన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ శాఖ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అసోసియేషన్ యాదాద్రి జోన్ 5 కార్యవర్గానికి భువనగిరి ట్రాన్స్ పోర్ట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సుదర్శన్ అధ్యక్షులుగా, నల్లగొండ ట్రాన్స్‌ఫోర్టులో సీనియర్ గా పని చేస్తున్న ఈ మురళి ప్రధాన కార్యదర్శిగా, సూర్యాపేటలో పనిచేస్తున్న బి.గోపాల్‌ను కోశాధికారిగా నియమిస్తూ ఎలక్షన్ అధికారిగా వ్యవహరించిన ఎల్. కిష్టయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ శాఖ పరిధిలో పనిచేస్తున్న అనేకమంది సిబ్బంది గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అనేక ఇబ్బందులకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లోకల్ - నాన్ లోకల్ స్థానికత విషయంపై జారీ చేసిన జీవో 317 కారణంగా అనేకమంది తమ శాఖ సిబ్బంది ఎన్నో ఇబ్బందులకు గురైన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా హెడ్ ఆఫీస్‌లో పనిచేస్తున్న వారు చిన్నచిన్న లోటుపాట్లను చూపుతూ తీసుకున్న నిర్ణయాల వల్ల సీనియర్లుగా పనిచేస్తున్న తమ సిబ్బంది పదోన్నతులను పొందాల్సివారందరూ నష్టపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. తాను శాఖ పరంగా ఉద్యోగస్తుల సీనియార్టీ లిస్టు పకడ్బందీగా సిద్ధం చేయించేందుకు కృషి చేయడమే గాక గతంలో జరిగిన లోటుపాట్లను కూడా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సవరించిన సీనియార్టీ లిస్టును సిద్ధం చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో చోటు చేసుకున్న చిన్నపాటి పొరపాట్లను పెద్దదికా చూపించి సీనియార్టీ లిస్టు సిద్ధం చేయడంతో గత ప్రభుత్వ హాయంలో తమ సిబ్బందికి తీరని అన్యాయం జరిగినట్లు అనేక ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చాయని అన్నారు. వాటన్నిటిని కూడా వెంటనే పరీక్షించేందుకు ఉన్నత అధికారులతో చర్చించ నున్నట్లు సుదర్శన్ తెలిపారు. గడిచిన 10 సంవత్సరాలుగా తమ రవాణా శాఖలో సిబ్బంది సమస్యల వలయం లో చిక్కుకొవడంతో అనేకమంది సీనియర్ ఉద్యోగస్తులు పదోన్నతులు పొందలేక సతమతమయ్యారని ఆయనవాపోయా రు. సిబ్బంది సీనియార్టీ తయారీలో ఆఫీస్ మాన్యువల్, ఉద్యోగ స్తుల ఫండమెంటల్ రూల్స్ కనుగుణంగా ఉన్నత అధికారుల ను సమన్వయం చేసుకుంటూ రివైజ్డ్ సీనియార్టీ లిస్టు, అర్హులైన సిబ్బంది ప్రమోషన్ లిస్ట్ సిద్ధం చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తమ శాఖ ద్వారా పౌరులకు మంజూరు చేయాల్సిన లెర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ సంబంధించిన లావాదేవీలు, మోటారు వాహనాల రిజిస్ట్రేషన్‌ల సంబంధించి చేయాల్సిన లావాదేవీలు, అన్ని రకాల వాహనాల ఫిట్ నెస్ సర్టిఫికెట్ల జారీ, వాహనాలకు సంబంధించి వివిధ రకాల పన్నుల వసూ ళ్లు, మోటారు వాహనాల డీలర్లకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ సర్టిఫి కెట్ల జారీ, డ్రైవింగ్ స్కూల్స్ ఏర్పాటు కోసం జారీ చేయాల్సిన ఉత్తర్వులు, వాహనాల పొల్యూషన్ టెస్ట్ స్టేషన్ ఏర్పాటు, ఎంబిఐ, అసిస్టెంట్ యంబిఐల ద్వారా ఇన్ ఫోర్స్ మెంట్ పనులు, వాహనాల రిజిస్ట్రేషన్ సంబంధించి ఎంవిఐలతో తనఖీలు, చట్టాన్ని ఉల్లంఘించిన వారివాహనాల పై నమోదైన కేసులులలో పెనాల్టీల వసూలు, ఐపిసి 34 సెక్షన్ కింద ప్రమాదాలకు గురైన వాహనాల తనఖీలు, రోడ్డు భద్రతపై వాహనచోదకులకు అవగాహన సదస్సులు. గ్రామాలలో పట్టణాలలో విస్తృత ప్రచారం, ఎగ్జిక్యూటివ్ అధికారుల ద్వారా వాహనాల వాల్యూ వేషన్ , డిస్ మంటెల్ సర్టిఫికేట్‌ల జారీ, వివిధ రకాల పన్ను వసూళ్లు వంటి పలు పనులలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి కార్యాలయం పరిధిలో హెల్ప్ లైన్ డెస్క్ లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అంతేగాక పౌరులు వీలైనంత మేర ఆన్ లైన్ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

కెసిఆర్ కుటుంబంలో లాగే మూడు పదవులు

- **పార్టీ అనుమతిస్తే కొడుకు భద్రారెడ్డిని దింపుతా**
- **మల్కాజిగిరి నుంచి పోటీకి దింపే ఆలోచన**
- **రాజకీయాలు వదిలితే గోవా వెళ్లి ఎంజాయ్ చేస్తా**
- **మాజీమంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**

హైదరాబాద్,ఫిబ్రవరి9 : కేసీఆర్ కుటుంబంలో మూడు పదవులు ఉన్నట్టు మా కుటుంబం నుంచి కూడా మూడు పదవులు ఉండాలని అనుకున్నట్లు మాజీమంత్రి మల్లారెడ్డి అన్నారు. పార్టీ అధినేత ఆదేశిస్తే.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి పోటీ చేసేందుకు మా కుమారుడు భద్రారెడ్డి సిద్ధంగా ఉన్నాడని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం అసెంబ్లీ ఆవరణలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఎంపీ టికెట్ కోసం సీఎం రేవంత్‌రెడ్డిని జగ్గారెడ్డి పొగుడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయన ఫోకస్ కావడం కోసం నా పేరు ప్రస్తావిస్తున్నారు. మల్లారెడ్డి పేరు చెప్పకపోతే జగ్గారెడ్డిని ఎవరూ పట్టించుకోరు. గతంలో రేవంత్‌రెడ్డిపై ఆయన చేసిన విమర్శలు అందరికీ గుర్తున్నాయి. గోవాలో నాకు హోటల్ ఉంది. రాజకీయాల నుంచి తప్పుకొంటే అక్కడికే వెళ్లి ఎంజాయ్ చేస్తా. మనిషి జీవితం ఒకేసారి వస్తుంది.. ఎంజాయ్ చేయాలి'అని పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయాలతో పాటూ సోషల్ మీడియాలోనూ సెంటరాఫ్ అట్రాక్షన్‌గా ఉండే మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి తాజాగా ఇలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చిట్ చాట్‌లో భాగంగా ఆయన మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబంలో మూడు పదవులు ఉన్నట్లు.. మా కుటుంబం నుంచి మూడు పదవులు ఉండాలని అనుకున్నామని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ కుమారుడు భద్రారెడ్డిని మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కేసీఆర్ ఆదేశిస్తే పోటీ చెయ్యడానికి తమ కొడకు సిద్ధమని స్పష్టం చేశారు. జగ్గారెడ్డి ఎంపీ టికెట్ కోసం రేవంత్ రెడ్డిని పొగుడుతున్నారని చెప్పారు. జగ్గారెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జగ్గారెడ్డి ఫోకస్ కావడం కోసమే తన పేరును వాడుకుంటున్నాడని, తన పేరు ఎత్తకపోతే ఆయన్ను ఎవరూ పట్టించుకోరని తెలిపారు. గతంలో రేవంత్ రెడ్డిని తిట్టిన మాటలు అందరికీ గుర్తే ఉన్నాయని గుర్తు చేశారు. చేవెళ్ల కాంగ్రెస్ టికెట్ కోసం రంజిత్ రెడ్డి కర్చీఫ్ వేసుకున్నారని, అది తెలిసి పట్నం మహేందర్ రెడ్డి అలెర్ట్ అయ్యారని చెప్పారు. చేవెళ్ల కాంగ్రెస్ టికెట్ కోసమే.. పట్నం మహేందర్ రెడ్డి రేవంత్ రెడ్డిని కలిశారనన్నారు. తనకు గోవాలో హోటల్ ఉందని, రాజకీయాలు నుంచి తప్పుకొంటే గోవా వెళ్లి ఎంజాయ్ చేస్తానని చెప్పారు. మనిషి జీవితం ఒకేసారి వస్తుందని, ఎంజాయ్ చేయాలంటూ మల్లారెడ్డి పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యంలో రాచరికానికి తావులేదు

పణంగా పెట్టారని మండిపడ్డారు. ఇకపోతే తెలంగాణ ఉద్యమ సమయంలో వాహనాలు, బోర్డులపై అందరూ టీజీ అని రాసుకు న్నారు. కొందరు యువకులు తమ గుండెలపై టీజీ అని పచ్చబొట్టు వేయించు కున్నారు. కేంద్రం తమ నోటిఫికేషన్‌లో టీజీ అని పేర్కొంది. అందరి ఆకాంక్షలకు విరుద్ధంగా గత ప్రభుత్వం తమ పార్టీ పేరు గుర్తొచ్చేలా టీఎస్ అని పెట్టింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మేం రాష్ట్ర అక్షరాలను టీజీగా మార్చాలని నిర్ణయి ంచామని అన్నారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో రాచరిక ఆనవాళ్లు ఉన్నాయి. తెలంగాణ తల్లి అంటే.. మనకు అమ్మ, అక్క, చెల్లి గుర్తు రావాలి. మన ఆడబిడ్డలు కిరీటాలు పెట్టుకుని ఉండలేదు. తెలంగాణ తల్లి అంటే గడీలో ఉండే మహిళ కాదు.. శ్రమజీవికి ప్రతీకగా ఉండాలి. అందెశ్రీ అనే కవి తెలంగాణకు గొప్ప గీతాన్ని అందించారు. జయజయహే గీతం తెలంగాణ ఉద్యమంలో అందరికీ స్ఫూర్తినిచ్చింది. రాష్ట్రం వచ్చాక జయజయహే రాష్ట్ర గీతం అవుతుందని అందరూ ఆశించారు. కానీ, ఆ పాటను నిషేధించినంత పని చేశారు. అందుకే అందెశ్రీ గీతాన్ని రాష్ట్రగీతంగా చేస్తున్నామని అన్నారు. ప్రజలు ఇబ్బం దులు పడితే బాగుండని విపక్షం కోరుకుంటోంది. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపడదు. ప్రధాన విపక్షనేత సీటు ఖాళీగా ఉండటం సభకు శోభనీయం కాదు. ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు. పరిస్థితిని చక్కదిద్దుతూ ఈ ప్రభుత్వం ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చింది. మంచి పనులను అభినందించే సద్బుద్ధి విపక్ష నేతలకు లేదని సీఎం విమర్శించారు. కొట్లాడి తెచ్చుకన్న తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు సూచనలు ఇచ్చి ఉంటే బాగుండేదని సీఎం అన్నారు. సభకు రాకపోవడం అసెంబ్లీ మర్యాదను అవమానించినట్లే అన్నారు. ప్రతి పక్ష నేతలు ఇప్పటికైనా సరైన పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రాచరిక పోకడలు పోవాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే రాష్ట్ర అధికారిక చిహ్నం మారుస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిని తీసుకొచ్చింది. మా సర్కార్ సంక్షేమ పథకాలు అమలు చేసి సరిగ్గా రెండు నెలలు.. ప్రతిపక్ష నేతలు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారని రేవంత్ రెడ్డి అన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066